తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 16-04-2024 | పేజీల్-12

## రుణాల రికవరీ కోసం రైతులను
# ఇబ్బంది పెట్టవద్దు

### సిఎం ఆదేశాలతో మంత్రి తుమ్మల వినతి

హైదరాబాద్,ఏప్రిల్15: రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఈ అంశంపై చర్చించారు. పంట రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని బ్యాంకులకు, పరపతి సంఘాలను

మిగతా 2లో..





## పసుపుబోర్డు పేరుతో బిజెపి
# నాటకాలు

### ఐదేళ్లయినా తేలేక పోయిన ఎంపి అర్వింద్
### రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది
### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు

నిజామాబాద్,ఏప్రిల్15:
నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. బిజెపి ఐదేళ్లుగా బోర్డు పేరుతో రాజకీయం చేస్తూనే ఉందన్నారు. దేశంలో బిజెపి అధికారంలో ఉన్నా ఇచ్చిన హామీని సక్రమంగా నెరవేర్చి, పసుపురైతులను ఆదుకోలేదని అన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విరుచుకుపడ్డారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని చెప్పిన అర్వింద్ ఐదు సంవత్సరాలు గడిచినా బోర్డ్

మిగతా 2లో..

## అబద్దాలు చెప్పి అధికారంలోకి
# కాంగ్రెస్

### పదేళ్లలో ప్రజలను పట్టించుకోని బిజెపి
### ప్రజలకోసం బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుంది
## కోస్గి సభలో హరీశ్‌రావు విమర్శలు

నారాయణపేట,ఏప్రిల్15:
మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం నాడు జిల్లాలోని కోస్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా నేతలకు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. 10 ఏళ్ల బీజేపీ అధికారంలో ఉందని.. ప్రజలకు ఏం చేసిందని ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

మిగతా 2లో..

## సీతారామ కళ్యాణం ప్రత్యోప్రసారానికి అనుమతించండి

### రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి మంత్రి కొండా సురేఖ లేఖ

హైదరాబాద్,ఏప్రిల్15: భద్రాద్రి సీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఎన్నికల సంఘం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి మూడోసారి లేఖ రాశారు. సీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. 40 ఏళ్లుగా కల్యాణ మహోత్సవం ప్రత్యక్షప్రసారం జరుగుతోందని చెబుతూ.. ఆలయ విశిష్టత, సంప్రదాయాలను లేఖలో వివరించారు. ఈ నెల 17న సీతారాముల కల్యాణం, 18న మహాపట్టాభిషేకం వైభవోపేతంగా నిర్వహించనున్నారు.

## బిఆర్ఎస్ పోస్టు కార్డుల ఉద్యమం

### రైతులకిచ్చిన హామీలపై సిఎంకు లేఖలు

సిద్దిపేట,ఏప్రిల్15: కాంగ్రెస్ పార్టీ 100 రోజుల వైఫల్యాలపై రైతులు పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిద్దిపేట రైతులు లేఖలు రాశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంథాలో సిద్దిపేట రైతులు నిరసన తెలుపుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు హామీలు అమలు చేయాలి. లేని పక్షం లో ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్తాం అని రైతులు హెచ్చరించారు. ల్గ÷తుల పోస్టు కార్డు ఉద్యమానికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు. సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్‌లో, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో, చిన్న కోడూర్ మండలం మార్కెట్ యార్డ్‌లో రైతులు స్వచ్ఛందంగా సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్‌కు తెలిపారు. తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మొదటి

మిగతా 2లో..

# పసుపుబోర్డు పేరుతో బిజెపి నాటకాలు

మొదటిపేజీ తరువాయి..

తేలేదని విమర్శించారు. రుణమాఫీ, పసుపు బోర్డ్, చెక్కర కర్మాగారం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్‌ను అభివృద్ధి చేయలేదని వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.కేసీఆర్ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని.. వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుందని జీవన్ రెడ్డి వెల్లడించారు. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారన్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయని.. వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసిందని జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వానాకాలానికి సంబంధించి ఎరువులు, విత్తనాలను ముందుగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర అందించేలా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. పండ్ల పక్వం కోసం కార్బైడ్ ఉపయోగించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, శనగ, జొన్నల కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి కదిలి రండి

కోడంగల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్ ::

శ్రీ రామ నవమి పర్వదినం పురస్కరించుకొని కొడంగల్ నియోజకవర్గం బొంరస్ పేట్ మండల కేంద్రంలో కొలువు దీరిన శ్రీ సీతా రామచంద్ర స్వాముల కళ్యాణ మహోత్సవ పవిత్ర కార్యక్రమానికి రామ






భక్తులందరూ అధిక సంఖ్యలో కదిలి వచ్చి తరించాలని గ్రామ పురోహితుడు సత్యనారాయణ జోషి ప్రజలను కోరారు. భక్త సమాజ ఆవరణలో శ్రీ సీతా రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవం గా, కన్నుల పండుగగా ముచ్చట గా మూడవ సారి జరగ నున్న శ్రీ సీతా రామచంద్రుల కళ్యాణ మహోత్సవ పవిత్ర కార్యక్రమానికి నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్టు ఆయన తెలిపారు.కళ్యాణ మహోత్సవ కార్యక్రమ వివరాలను ఆయన తెలుపుతూ 16 న సాయంత్రం 5 గంటలకు భూ లక్ష్మి దేవాలయం నుండిశ్రీ సీతా రామస్వామల ఎదురుకోళ్ల కార్యక్రమం , 7 గంటలకు ప్రధానం మరియు సాంస్కృతి కార్యక్రమాలు, 17 న ఉదయం 11:55గంటలకు నేత్ర పరవంగా శ్రీ వారి కళ్యాణం,మధ్యాహ్నం 1 గంటలకు స్వామి వారి అన్న దాన కార్యక్రమం, సాయంత్రం 4 గంటలకు వచ్చే ఏడాది కళ్యాణ మహోత్సవ నిర్వహణ కై వేలం, సాయంత్రం 5 గంటలకు పురవీధుల్లో శ్రీ సీతా రామాచంద్రుల శోభా యాత్ర నిర్వహించనున్నట్టు పురోహితులు తెలిపారు. ఇట్టి పవిత్ర మహత్తర కార్యక్రమం విక్షించేందుకై దాదాపు గా 1500 వందల మంది రామ భక్తులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన నున్నట్టు ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్ పోస్టు కార్డుల ఉద్యమం

మొదటిపేజీ తరువాయి..

నుంచి ఆరోపిస్తున్న బీఆర్ఎస్... అమలు చేయడం లేదని ప్రజల్లోకి వెళ్తోంది. అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆరోపిస్తోంది. వేదిక ఏదైనా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు మాత్రం హామీలపైనే ఉంటున్నాయి. వంద రోజుల్లోనే కీలకమైన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా కొన్నింటిని కూడా అమలు చేయలేక పోయిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఇదే అజెండాతో ఎన్నికల్లోకి వెళ్లాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.

పార్లమెంట్ ఎన్నికలను రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు... అన్ని హామీలు నెరవేర్చాకే పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని సూచిస్తున్నార బీఆర్ఎస్ నేతలు. ఆ డిమాండ్ సీఎం రేవంత్ వరకు చేరేలా పోస్టు కార్డుల ఉ ద్యమం చేపట్టబోతున్నట్టు తెలిపారు. తప్పుడు హామీలతో అన్ని వర్గాలను మోసం చేయడమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పక్క పార్టీ నేతలను చేర్చుకోవడంపైనే దృష్టి పెట్టారని హరీష్‌రావు విమర్శిస్తున్నారు.

# అబద్ధాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

వరికి రూ. 500 బోనస్ ఏమైందన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఎక్కడని నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అయిన పథకాలు వస్తున్నాయి అనుకున్నా కానీ ఇక్కడ కూడా రావట్లేదని అన్నారు. అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో ఫార్మా సిటీ కోసం హకీమ్‌పేట, పోలేపల్లి, రైతులకు చెందిన భూములను బలవంతంగా గుంజుకుంటున్నారని రైతులు తనకు లేఖ ఇచ్చారని తెలిపారు. రైతులు ఎవ్వరు కూడా బాధపడవద్దని... ఆ బాధిత రైతుల పక్షాన అవసరం అయితే అసెంబ్లీలో కొట్లాడుతానని ధైర్యం కల్పించారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

# క్రికెట్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసుల దాడి

## ఇద్దరి అరెస్ట్..2కోట్లకు పైగా నగదు స్వాధీనం

హైదరాబాద్,ఏప్రిల్15: ఆన్ లైన్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు . శంషాబాద్, బాలానగర్, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా చేసిన ఈ ఆపరేషన్‌లో భారీగా నగదు, అధునాతన పరికరాలు గుర్తించి సీజ్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారం రావడంతో రైడ్ చేయగా ఘటనా స్థలంలో 15 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద రూ. 2 కోట్ల 41 లక్షల నగదును గుర్తించి సీజ్ చేశారు. బెట్టింగ్ డబ్బులు మొత్తం 57 బ్యాంక్ ఖాతాల్లో డిపాజిట్ అవుతున్నట్టుగా గుర్తించారు. అకౌంట్లలో రూ. 2 కోట్లు ఉన్నట్లు గుర్తించి డబ్బు విత్ డ్రా కానివ్వకుండా ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. మొత్తం రూ. 3.29 కోట్ల రూపాయల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఏ1గా నరసరావుపేటకు చెందిన రామాంజనేయులని చెప్పారు. బెట్టింగ్ నిర్వహణ కోసం అధునాతన పరికరాలు ఉపయోగించినట్టు గుర్తించామని తెలిపారు. ద్వారా నెల రోజుల్లో రూ.1.50 కోట్లు పెట్టుబడి పెట్టారని విచారణలో తెలిసిందని పోలీసులు తెలిపారు. ఈ మొత్తం ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని చెప్పారు. వారి వెనక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

# అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్ని ప్రమాదాలపై అవగాహన

పరిగి, ఏప్రిల్ 15 : (ప్రజా జ్యోతి)

పరిగి పట్టణంలోని బస్ స్టాండ్ ప్రాంగణంలో సోమవారం ఇన్చార్జ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలకు సంబందించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకు ప్రతి సంవత్సరం జరుగుతాయని, ఈ వారోత్సవాలలో భాగంగా వివిధ ప్రాంతాలలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు దోహదం చేస్తాయని ఇన్చార్జ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్ చంద్రమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది యం.రాజేందర్ రెడ్డి డిఓపి, సి.పాండురంగం ఎఫ్ యం, పి.ఆంజనేయులు ఎఫ్ యం, బి.వెంకటయ్య హెచ్.జి, పి.రవీందర్ హెచ్.జి తోపాటు పరిగి బస్ డిపో అసిస్టెంట్ సిఐ యం. సోమ్లానాయక్, ఆర్టిసి సిబ్బంది తదితరులు లపాల్గొన్నారు.





# ఆలయ నిర్మాణానికి రూ.యాభై వేల విరాళం

– దాత రాజేశ్వర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యుల కృతజ్ఞతలు



**సిద్దిపేట(నంగునూరు) ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జేపీ తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గా వీరాంజనేయ స్వామి ఆలయానికి రంగధాంపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి రూ. యాభై వేల విరాళం సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ. యాభై వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతుగా సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని, ఆలయ అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో మరింతగా కృషి చేస్తానని చెప్పారు. ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందించిన దాత వంగ రాజేశ్వర్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా తనపై ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేపీ తండా తాజా మాజీ సర్పంచ్ భూక్యా భిక్షపతి నాయక్, సీనియర్ నాయకులు భూక్యా లక్ష్మణ్ నాయక్, కులం పెద్దమనిషి వీరా నాయక్, గౌరబోయిన రాజు మాలోత్, రమేశ్ మాలోత్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగానికే ప్రమాదం

– సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో పేదలకు మేలు జరగాలి

– సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి




**హుస్నాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ):** బిజెపి హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో సిపిఐ ఇండియా కుటమీలో కొనసాగుతుందని దేశంలో మళ్ళీ బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి ప్రజా పాలనను కూని చేసే ప్రమాదం ఉందనీ భారత కమ్యునిస్టుపార్టీ (సిపిఐ) జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండల కేంద్రంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో మత తత్వ పార్టీ అయిన బిజెపినీ కచ్చితంగా ఓడించాలని ప్రజలందరిని కోరారు.నాడు ప్రజా సేవకులె ప్రజా నాయకులు అయ్యేవారు కానీ ఇప్పుడు నేరస్తులు డబ్బున్న వాళ్ళు ప్రజా నాయకులుగా మారుతున్నారనీ చట్ట సభల్లో సగం మందికి పైగా నేర చేరిత కలిగిన వారే ఉన్నారని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ టాపింగ్ వ్యవహారంతో వ్యక్తి స్వేచ్ఛ హరించబడిందని ఫోన్ లు మాట్లాడాలం అంటేనే భయపడే రోజులు వచ్చాయన్నారు. దేశవ్యాప్తంగా వామపక్షాలు బలహీనపడ్డ మాట వాస్తవమే కానీ వామపక్షాలను మోసం చేసిన వారు ఎవరు బాగుపడలేదని దానికి ఉదాహరణే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ నేత కేసిఆర్ కు ఈ రోజు ఏ గతి వచ్చిందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో వామపక్షాలకు ఇచ్చిన మాటకు కట్టుబడక పోవడంతో కెసిఆర్ కు ఈ పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు.హుస్నాబాద్ నియోజవర్గ సమస్యలు గుర్తొస్తే కండ్లకు దుఃఖం వస్తుందని, గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు విషయంపై మంత్రి ఉత్తమకుమార్ రెడ్డిని కలిసి నిర్వాసితుల పరిస్థితి వివరించామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా సమస్యలపై అందరితో చర్చిస్తూ పేదలకు మేలు జరిగేలా మంచి ప్రజా పాలన అందిస్తూ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నామని అన్నారు. కాంగ్రెస్ నేతలు న్యాయంగా ఆలోచించి ఒక ఎంపీ స్థానం సిపిఐ కేటాయించాలని చాడ వెంకటరెడ్డి కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, కాల్వల ఎల్లయ్య పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

– మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు




**మల్కాజిగిరి, ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి):** క్రైస్తవుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభు త్వం ఎంతో చేయూతని స్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం నేరేడ్ మెట్ లో యునై టెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన, ఎమ్మెల్సీ పట్నం మహేం దర్ రెడ్డితో కలిసి హజరై నారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు, వారికి దేవుని ఆశీర్వద వాక్కులు అంద చేశారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ను ఆశీ ర్వదించి, చేతి గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థిని సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల సంక్షేమానికి చేయూతనిస్తుందన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హమీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాల్లో, నాలు గు పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో అర్ధాంతరంగా నిలిచి పోయిన సంక్షేమ పథకా లను ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం యథా విధిగా అమలు చేస్తుంద ని చెప్పారు. వీటిని గుర్తించి వచ్చే లోక సభ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజారి టీతో గెలిపించాలని ఆయ న కోరారు.ఈ కార్యక్రమం లో పాస్టర్లు జోసఫ్, శైలేష్, సామెల్, పద్మారావు, దేవి డ్,శ్యామ్,రాజు,నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,సతీష్ కుమార్, చెన్నారెడ్డి, యా దగిరి, సంతోష్ రాందాస్, అర్వరాజు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోల్లను ప్రారంభించాలి



**చేర్యాల ప్రజాజ్యోతి:** గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు తప్ప ధాన్యం కాంటాలు, కొనుగోలు ప్రారంభించలేదని వెంటనే కొనుగోల్లను, కంటాను ప్రారంభించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఉన్నాయని వెంటనే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వ అధికారులు శ్రద్ధ వహించి అన్ని వసతులు కల్పించి ధాన్యము కొనుగోలు కాంటాలు ప్రారంభించాలని సిపి(ఐ)ఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపి(ఐ)ఎం పార్టీ బృందం మండలంలోని ఆకునూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ దాదాపు 15 రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారికంగా ప్రారంభించినప్పటికీ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కుప్పలు నిండుగా వచ్చాయని. రైతులు ధాన్యాన్ని ఆరబోసుకొని మ్యాచర్ వచ్చినప్పటికీ రైతుల ధాన్యాన్ని కాంటా పెట్టడం కొనుగోల్లను ప్రారంభించడం ఇంతవరకు చేయడం లేదని వెంటనే కొనుగోల్లను ప్రారంభించాలని, రైతులకు టార్పాలిన్ పరదలను మార్కెట్ అధికారులు ఇవ్వడం లేదని, తాలును జల్లించే యంత్రాలు రిపేర్ లో ఉండి పని చేయడం లేదని వెంటనే రైతులకు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించి కొనుగోలు ప్రారంభించి మార్కెట్ల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ప్రతి కొనుగోలు కేంద్రానికి 50 చొప్పున టార్పాలిన్ పరదాలను రైతుల అవసరార్థం అందుబాటులో ఉంచాలని మంచినీరు రైతులకు, హమాలీ కార్మికులకు టెంట్లు వేయించి నీడను ఏర్పాటు చేయాలని, తాలు జల్లించే యంత్రాలను అదనంగా కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ సంబంధిత అధికారులు ఈ ధాన్యం కేంద్రాల నిర్వహణ బాధ్యులు వెంటనే అన్ని చర్యలు తీసుకొని రైతుల ధాన్యాన్ని వెంట వెంటనే కాంటా పెట్టించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్గం శ్రీకాంత్, దొండకాయల సంపత్, మాదా ఐలయ్య, భూమయ్య, కోడెల యాదగిరి, జక్కు కనకయ్య, భాస్కర్, ఎర్రం కనకయ్య,నంగి రాజు, కడారి కనకయ్య పాల్గొన్నారు.

# కేజీబీవీ హాస్టల్ పక్కన నిలిచి ఉన్న మురుగునీరు

– మురుగునీరు ప్రవహించకుండా అడ్డంగా ఉన్న చెట్లపొదలు



**నవాబుపేట్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** నవాబుపేట్ మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్ కాంపౌండ్ వాల్ పక్కనే మురుగునీరు నిలిచిపోవడం దీనిని ప్రవహింప చేసే విధానంలో అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థిని యొక్క తల్లిదండ్రులు మండల కేంద్రంలోని ప్రజలు బాధాకరంగా ఉందని అంటున్నారు. విద్యార్థుల యొక్క బాత్రూం నీళ్లు అన్ని ఇక్కడికి వచ్చి చేరడంతో ఆ నీటిని ముందుకు సాగనివ్వకుండా చెట్లపొదలు అడ్డంగా నిలిచాయని అందువల్ల ఆ నీరు అక్కడే పేరుకుపోవడం జరిగిందని గ్రామస్తులు అంటున్నారు. నవాబుపేట్ మండల కేంద్రానికి కొన్ని గ్రామాల నుంచి ప్రజలు ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణం చేస్తున్నప్పుడు ఈ ప్రదేశంలోకి వచ్చిన తర్వాత దుర్వాసన వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ఇలా మురుగునీరు ఒకే స్థలంలో ఉంటే దోమలు విపరీతంగా పెరిగి విద్యార్థులు అనారోగ్యం బారిన పడేఅవకాశం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ మురుగు నీరు హాస్టల్ దగ్గర నుంచి ప్రవహించేందుకు తాత్కాలికమైన పరిష్కారం కాకుండా శాశ్వతమైన పరిష్కారం చేయాలని ఆయాగ్రామ ప్రజలు అంటున్నారు.

# రూ 1లక్ష 50 వేలు సిజ్ చేసిన పట్టణ పోలీసులు

– పరిమితికి మించి డబ్బులు తరలిస్తే లెక్క పక్క

– పట్టణ సీఐ సంతోష్ కుమార్ వెల్లడి

**తాండూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :-** ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో నగదు రూపంలో రూ 50 వేలకు మించి తరలించకూడదనే నిబంధనలు ఉన్నాయని పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన తాండూర్ మండలం సిరిగిరి పెట్ గ్రామానికి చెందిన మద్దూరి అరవింద్ కుమార్ తన ద్విచక్ర వాహనంపై వెళుతు రూ 1లక్ష యాభై వేలు నగదును తరలిస్తున్నట్లు పోలీసుల తనిఖీలో గుర్తించినట్లు చెప్పారు. ఇట్టి డబ్బులను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఎన్నికల నియమాల ప్రకారం జిల్లా ట్రెజరీ ఖాతాలో జమ చేసినట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంత కాలం పాటు ఒక వ్యక్తి రూ 50 వేలకు నుంచి నగదును తరలించకూడదని చెప్పారు. శుభకార్యాలతో పాటు ఏ ఇతర లావాదేవీల కోసం తీసుకువెళ్లిన అట్టి నగదు డబ్బులకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అన్నారు.



# గత పదేళ్ల పరిపాలనలో బిజెపి తెలంగాణకు చేసింది ఏమీ లేదు

- మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షపై మాట్లాడే అర్హత బిజెపికి లేదు
- పేదవారి ఖాతాలో 15 లక్షలు ఏమయ్యాయి - నల్ల చట్టాలతో రైతులకు తప్పని బాధలు
- పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ బిల్లును తప్పు పట్టిన బిజెపి
- మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం బిజెపి నైజం - రాజ్యాంగాన్ని మారుస్తాను అనడం బిజెపి అవివేకం
- రాజ్యాంగంను కాపాడుకోవాలి - రాహుల్‌ను ప్రధాని చేసి తల్లి సోనియా రుణం తీర్చుకోవాలి
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు



**హుస్నాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** గత పదేళ్ల పరిపాలనలో బిజెపి తెలంగాణకు చేసింది ఏమీ లేదని హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని బిజెపి పార్టీ ఆఫీసులో దీక్ష ఏర్పాటు చేసుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్ష ఎందుకు చేస్తున్నారు అని మాట్లాడడం జరిగిందని బిజెపి నాయకులకు కాంగ్రెస్ నాయకులను విమర్శించి నైతిక హక్కు లేదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి ఆలోచన చేయని బిజెపి నాయకులు ఎన్నికల సమయంలో దొంగ దీక్షలు చేయడం పరిపాటే అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తానన్న బిజెపి పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో పది సంవత్సరాల పరిపాలనలో వుండి తెలంగాణకు ఏం చేసింది అని అడగడం కోసం దీక్ష చేపట్టారా అని నిలదీశారు. నల్లధనం వెలికి తీసి, పెద్ద నోట్లు రద్దుచేసి పేదవారు జెన్ ధన్ ఖాతాలు ఓపెన్ చేయండి మేము దన్ దన్ మీ ఖాతాలలో 15 లక్షల రూపాయలు వేస్తాము అన్న మీ మాటలను గుర్తు చేయడం కోసం దీక్ష చేశారా అని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులపై నల్ల చట్టాలు తీసుకొస్తే రైతులు వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. జనాల సొమ్మును ఆదాని, అంబానీ లాంటి వారికి దోచిపెడుతూ అలాగే నీరజ్ మోడీ లలిత్ మోడీ విజయ్ మాల్యా లాంటి బడా వ్యాపార వేత్తలకు రుణాలు మాఫీ చేసిన దౌర్భాగ్యపు పరిపాలనను ప్రజలకు గుర్తు చేయడం కోసం దీక్ష చేశారంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంటు సాక్షిగా తెలంగాణ బిల్లును తప్పు పట్టినందుకు తెలంగాణ ఏర్పాటును అవమానపరిచినందుకు బిజెపి ప్రభుత్వానికి ఓటు వేయద్దని ప్రజలకు చెప్పడం కోసం దీక్ష చేశారంటూ మండిపడ్డారు. తెలంగాణ కోసం పార్లమెంట్ సాక్షిగా కొట్లాడి తెలంగాణ ఉద్యమాన్ని ఒక చేత తెలంగాణ అభివృద్ధిని ఒక చేత ఎత్తుకున్న నాయకుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆనాడు సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సొంత పార్టీ నాయకుడైన జై తెలంగాణ అనుకుంటు కరీంనగర్ లో కాలు పెడితే గాలిలో మీ ఎలికాప్టర్ ను కాలుస్తా అని ఎదిరించిన నాయకుడు పోన్నం ప్రభాకర్ అన్నారు. అలాంటి ఉద్యమ నాయకుడికి జన్మనిచ్చి ఉద్యమ నాయకుడిగా తీర్చిదిద్దిన తల్లిని ఇక్కడ ఇప్పుడు ఉన్న పార్లమెంట్ మెంబర్ బండి సంజయ్ అవమానపరచడం జరిగినది అవమానపరిచిన వారికి ఓట్లు వేయొద్దు అని ప్రజలకు తెలియజేయడం కోసం దీక్ష చేయడం జరిగిందని అన్నారు. బండి సంజయ్ ఐదు సంవత్సరాలు పార్లమెంట్ మెంబర్ గా ఉండి పార్లమెంటు సాక్షిగా నరేంద్ర మోడీ తెలంగాణను బిల్లును తెలంగాణ ఏర్పాటు అవమానపరిచినందుకు ఒక్క మాట మాట్లాడకపోగా మోడీ భజన చేసిన మీకు ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. రాముని పేరు చెప్పుకోవడం మతాల పేరు చెప్పి ప్రజలని రెచ్చగొట్టడం ఇలాంటి మాటలకు తెలంగాణ ప్రజలు కానీ కరీంనగర్ పార్లమెంటు ప్రజలు మీ మాటలు నమ్మేలా లేరన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని బిజెపి ప్రభుత్వం చూస్తుందని రాజ్యాంగం కాపాడుకోవాలి అంటే బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునేలా రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం తెలంగాణ ప్రాంత ప్రజలు కంకణ బద్ధులై చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం అక్కన్నపేట మండలం అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆయన డ్రెస్సులకు వేషధారణకు అయ్యేంత ఖర్చు ఇంతకుముందున్న ప్రధానులకు ఎవరు కూడా ఇంత ఖర్చు చేయలేదన్నారు. బిజెపి ప్రభుత్వం ఒక్క బిడ్డ తల్లి పది పిల్లల తల్లికి ఏదో చెప్పినట్టుగా ఉందని మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు రాజు, బూరుగు కృష్ణస్వామి, లావుడియా బిఖ్యా నాయక్, సంఘ కుమార్, పున్న రంజిత్, తల్లం విక్రం, అనగోనే రమేష్ గౌడ్, చిట్ల రవీందర్ గౌడ్, దుబ్బాల శీను, బైరి శ్రీనివాస్, మోత్కు లక్ష్మణ్, మామిడి రాజు, అలువోజు కుమారస్వామి, మాదాటి వెంకటరెడ్డి, బొమ్మగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలోప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు కేసులు

- కోర్టులో పరిగి యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరు




**పరిగి, ఏప్రిల్ 15 : (ప్రజా జ్యోతి)** గత ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై ప్రజల కొరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతున్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకం నిజమైన లబ్ధిదారులకు చేకూరాలని గత సంవత్సరంలో ఎన్నో ఉద్యమాలు చేసామని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ అన్నారు. ప్రభుత్వం వినకపోవడంతో ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీష్ రావుని కలిసి విన్నపించేందుకు వెళితే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని నాగవర్ధన్ అన్నారు. ఆ కేసుకు సంబంధించి సోమవారం పరిగి కోర్టులో హాజరైనట్లు, ఇంకా పదుల సంఖ్యలో కేసులు బనాయించడం జరిగిందని తెలిపారు. మా పోరాటం మా కష్టం ప్రజల ఆశీర్వాదం నెరవేరిందని, మా కలలు సహకారం అయ్యి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నాగవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ దోమ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం ఉన్నారు.

# ఉపాధి హామీ పనులు లక్ష్యం మేరకు పక్కప్రణాళికలతో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):** జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను అనుకున్న లక్ష్యం ప్రకారం లేబర్ సమీకరణ చేస్తూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం టేలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు పక్కా ప్రణాళిక తో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో కూలీల సంఖ్య ను పెంచుతూ పనులు చేయించాలని, ప్రతి రోజు పనులు పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున అనారోగ్యంగా ఉన్న లేబర్ ను ఎట్టి పరిస్తితిలో పనిలో తీసుకోవద్దని, అన్నారు. లేబర్ ఉదయమే వచ్చి పనులు చేసి మధ్యాహ్నం వరకు వెళ్ళే విదంగా చర్యలు తీసుకోవాలని, లేబర్ పనిచేసే చోట త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతి పనులలో లేబర్ సమీకరణ చేస్తూ పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో, పట్టణ పరిధిలో త్రాగునీటి సరపరాలో ఎలాంటి సమస్యలు యేర్పడ కుండ ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా తాగు నీటి సమస్య ఏర్పడితే అధికారులు వెంటనే స్పందించి 24 గంటల్లో రిపేరు చేసి తాగు నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏం పి డి ఓ లు, కమిషనర్లు అమ్మ ఆదర్శ పాటశాల కమిటి వారితో మాట్లాడి స్కూల్స్ లో మంజూరు అయి పెండింగ్ ఉన్న పనులను మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి స్కూల్ లో పిల్లలకు ఉపయోగపడే పనులు జరగాలని, స్కూల్స్ లో పెండింగ్ పనులు నిర్వహించేందుకు స్పెషల్ అధికారిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఎ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిఇఓ, ఏం పి డి ఓ లు ,ఏపిఓ లు సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# శాఖ పరమైన రివ్యూతో సరిపెట్టుకున్న అధికారులు

- పల్లె సమస్యలపై నోరు మెదపని ప్రత్యేక అధికారులు
- గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- ఎంపీపీ అనిత గౌడ్



**తాండూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :-** తాండూరు మండల సర్వసభ్య సమావేశంలో పలు శాఖలకు చెందిన అధికారులు శాఖపరమైన రివ్యూతో చేతులు దులుపుకున్నారు. సోమవారం రోజు ఎంపీపీ అనిత గౌడ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో అజెండ అంశాల వారీగా ఆయా శాఖల అధికారులు గతంలో ఎదురైన సమస్యల పరిస్కారం కోసం ఏమాత్రం పట్టించు కోకుండా కేవలం రివ్యూతో సరిపెట్టుకుని చేతులు దులుపుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ గతంలో ఐదు సంవత్సరాల నుండి సమస్యలు ఉన్నాయంటూ లేవనెత్తిన ఒక సమస్య కూడా పరిష్కారం కాలేదని గుర్తు చేశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కాకపోతే ప్రజల్లోకి ఎలా వెళ్లాలంటూ అధికారులపై మండిపడ్డారు. ముఖ్యంగా అభివృద్ధి శాఖ, ఐకెపి, వ్యవసాయ శాఖపై తీవ్రంగా చర్చించారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇట్టి సమావేశంలో వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి, పిఎసిస్ చైర్మన్ రవి గౌడ్, ఎంపీటీసీలు శాంతయ్య,శ్యామల, శివకుమార్, నర్సమ్మ,రాజ్యలక్ష్మి, మండల కోఆప్షన్స్ సభ్యుడు శంషుద్దీన్, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈనెల 25న ఉద్యాన శాఖలోని మామిడి తోటల వేలం

- జిల్లా ఉద్యాన శాఖ అధికారి సత్తార్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):** వికారాబాద్ ప్రభుత్వ ఉద్యాన నర్సరీ లోని మామిడి చెట్ల యొక్క ఫలసాయం టెండర్లను కోరినట్లు జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సత్తార్ తెలిపారు. వేలం పాటను వికారాబాద్ మండలంలోని ప్రభుత్వ ఉద్యాన నర్సరీ నందు ఈనెల 25 ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా లేదా ఈనెల 24 తేదీ సాయంత్రం 5 గంటల లోపు 5 వేల రూపాయలు డిపాజిట్ చేయాలని ఆయన తెలిపారు. బహిరంగ వేలంలో ఎక్కువ మొత్తం పైకం బిడ్డు పలికిన వారికి మాత్రమే లీజుకు అనుమతించబడుతుందని తెలిపారు. వేలంలో నెగ్గిన వారు పాట మొత్తంలో సగం నగదు చెల్లించాల్సి ఉంటుందని, అలా చెల్లించని ఎడలా అతని పాటను రద్దుచేసి వెంటనే రెండే వ్యక్తికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వేలంలో నెగ్గిన వారు పూర్తి సొమ్మును చెల్లించిన తర్వాతే పంట కోయుటకు అనుమతించడం జరుగుతుందన్నారు. వేలంలో నెగ్గిన వారికి జూన్ 15 వరకు కాల పరిమితి ముగుస్తుందని ఆయన తెలిపారు. పంట లీజు కాలంలో చెట్లకు ఏ విధమైన నష్టం వాటిల్లిన అట్టి నష్టము యావత్తు శాఖ ద్వారా నిర్ణయించబడిన ప్రకారం పాటదారు భరించవలసి వస్తుందని ఆయన వివరించారు. వేలం తేదీ నుండి ఫలావృక్షముల సంరక్షణ, నీటి యాజమాన్యం, కాపలా వంటివి పాట దారుడు మాత్రమే భరించవలెనని ఆయన అన్నారు. వేలం పాటలో అనుకున్న రేటు రానివేళ శాఖపరంగా రద్దుచేయు అధికారం ఉంటుందని ఆయన వివరించారు.

# జిల్లాలో 122 కేంద్రాల ద్వార వరి ధాన్యం కొనుగోలుకు చర్యలు

– జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్15( ప్రజా జ్యోతి): జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. వరి ధాన్యం కొనుగోలుపై సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులు, తాసిల్దార్లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ .. జిల్లాలో ఇప్పటికే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 122 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అవసరాల మేరకు 129 వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రారంభించబడిన వరి కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో తాసిల్దారు సందర్శించి రైతులకు అవసరమయ్యే సదుపాలను కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా, ప్రభుత్వ అందిస్తున్న కనీసం మద్దతు ధరకు తమకు అందుబాటులో ఉన్న వరి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆయన అన్నారు. 2023-24 ఖరీఫ్ కు సంబంధించిన కష్టం మిల్లింగ్ రైసును (సిఎం ఆర్) వెంట వెంటనే ఎఫ్ సి ఐ కి చేరేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పౌరసరఫరాల అధికారులు, తహసిల్దార్ లో సమన్వయతో పనిచేస్తూ మిల్లులను సందర్శిస్తూ రోజువారి మిల్లుల సామర్థ్యం మేరకు సీఎంఆర్ ను ఎఫ్సిఐకి డెలివరీ అయ్యేవిధంగా జగన్ తీసుకోవాలని ఆయన అన్నారు. టెలి కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, రాహుల్ శర్మ, పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్ ,పౌరసరఫలాల జిల్లా మేనేజర్ సుగుణ బాయ్, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాహసిల్దార్లు పాల్గొన్నారు.

# ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించాలి

– ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు




తాండూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :- వచ్చే నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని . ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్పోస్ట్ ను తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు సోమవారం తనిఖీ చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ను జిల్లా పోలీసులు ఏర్పాటు చేశారు. చెక్పోస్ట్ ను తనిఖీ చేసిన తాండూర్ ఆర్డివో శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దులో ఉన్న చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు నిరంతరాయంగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్రమంగా మద్యం డబ్బు తరలించకుండా తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు.ఇట్టి సమయంలో తాండూరు మండల గిర్దావర్ రాజు రెడ్డి, పోలీస్ అధికారులు ఉన్నారు.

# ధారూర్‌లో బంగారం, వెండి, నగదు సీజ్

– వివరాలు వెల్లడించిన ఎస్ఐ పి, వేణుగోపాల్ గౌడ్




ధారూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కోట్ పల్లి ఎక్స్ రోడ్డులో వాహనాలను తనిఖీలు చేయగా 14తేదీ రాత్రి 09 గంటల సమయంలో ఖాజా షయిజాన్ పటేల్ తండ్రి ఉస్మాన్ మియా పటేల్ వయసు 20 సంవత్సరాలు వృత్తి ప్రైవేట్ ఉద్యోగి నివాసం తాండూర్ లోని భవానినగర్ నంబర్ వన్ పాఠశాల సా యిపూర్ హైదరాబాద్ నుండి తాండూర్ కు బ్రీజా కార్ నంబర్ టీఎస్ 08 ఈయు 2781 లో వెళ్ళుతుండగా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా తన ప్యాకెట్ లో రెండు లక్షల రూపాయలు కలిగి ఉన్నట్లు గుర్తించామని ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా కలిగి ఉన్న డబ్బులను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి ట్రెజరీకి అప్పగించినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.అలాగే 15వ తేదీ నాడు 12:30.గంటల సమయంలో తాండూర్ లోని గాంధీ చౌక్ లో నివాసం ఉంటున్న కే,మనోహర్.తండ్రి పేరు ఓగారం ఎక్స్ యువి 300 మహేంద్ర కార్ నెంబర్ టీఎస్ 34 డి 1800 వాహనంలో వెనక సీటులో ఒక బ్యాగులో 15 రకాల బంగారు ఆభరణాలు మరియు ఏడు రకాల వెండి ఆభరణాలు అనగా 29 తులాల రెండు గ్రాముల బంగారం 3.12 కేజీల వెండి ఆభరణాలు కలిగి తరలిస్తుండగా బంగారం వెండి ఆభరణాలను పట్టుకొని సీడ్ చేసినట్లు వీటి విలువ 18 లక్షల 14 వేల 240 రూపాయలు వెండి 2 లక్షల 11 వేల 600 రూపాయల విలువగల వీటిని సీజ్ చేసినట్లు ఎస్ఐ పి, వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# అమలు కాని గృహ జ్యోతి

ధారూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి) రేవంత్ సర్కార్ ప్రజలకు మరో షాక్ ఇచ్చింది.గత నెల 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వారికి జీరో బిల్లులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల ఇచ్చిన బిల్లులో గత నెల బిల్లును కూడా కలిపి విద్యుత్ అధికారులు కలిపి బిల్లులు కొడుతున్నారు. దీంతో ఎన్నికల కోడ్ ఉండటం వల్ల పథకం అమలు అమలు చేయడం లేదని విద్యుత్ అధికారులు అంటున్నారు. మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి గత నెల జీరో బిల్ ఇవ్వగా ఈ నెల గత నెల బిల్లుతో కలిపి రూ.1417 బిల్ ఇచ్చారు.దీంతో అతడు అధికారులను ప్రశ్నించగా ఎలక్షన్ కోడ్ ఉందని సమాధానం ఇస్తున్నారు. ముందు కరేంట్ ప్రతి నెల 200 యూనిట్లు ఫ్రీ అని చెప్పి మళ్ళీ బిల్లులు ఇవ్వటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.




# 120 ఏళ్ల చరిత్ర గల చింత చెట్టు



ధారూర్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) ప్రకృతిలో ఎన్నో రకాల చెట్లు ఉన్నాయి.ఒక్కో చెట్టుకు ఒక్కో విశిష్టతను కలిగి ఉంటాయి. సాధారణంగా అందరికీ తెలిసిన విషయమే చెట్లు మనకు సరియైన ఆక్సిజన్ అందిస్తాయి. అడవులలో అనేక రకాల చెట్లు ఉంటాయి కానీ కొన్ని చెట్లు గ్రామాలలో కూడా ఉంటాయి అంతేకాకుండా రైతుల పొలాల గట్లపై రహదారులకు ఇరువైపులా ఎన్నో ఇండ్ల చెట్లు ఉంటాయి. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో పొలాలకు వెళ్లే దారిలో 120 ఏళ్ల చింత చెట్టు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. గ్రామస్తులు తెలిపిన ప్రకారం ప్రతి సంవత్సరం చింతపండు కాస్తూ కనిపిస్తుందని చెట్టు యొక్క చింతచిగురును తీసుకొని చేసుకుంటున్నట్లు ఈ రెండు చింత చెట్లు గ్రామంలో 120 ఎండ్లకుపైగనే ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు.

# ముదిరాజుల శ్రేయస్సు కోసం ప్రభుత్వ చిత్తశుద్ధి

– షాద్‌నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”

– నారాయణపేట జన జాతర సభకు 120 వాహనాల్లో ముదిరాజులు

– పండగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమానికి తరలింపు ఎమ్మెల్యే శంకర్ తదితర నేతలు



నందిగామ, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమం, శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముదిరాజు బిడ్డల మద్దతు కూడగట్టుకోబోతున్నారని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నారాయణ పేట జన జాతర సభ కోసం నియోజక వర్గంలోని స్థానిక ఎమ్మెల్యే శంకర్, ముదిరాజు సంఘం నేతలు అంటే రాములు నల్లమోని శ్రీధర్ తదితరుల ఆధ్వర్యంలో 120 వాహనాల్లో పెద్ద ఎత్తున నారాయణపేట లో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు బయలుదేరి వెళ్లారు. స్థానిక పండగ సాయన్న విగ్రహం వద్ద ముదిరాజుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి తదితర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాహనాలను జండా ఊపి ఎమ్మెల్యే శంకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ ఒడ్డిలు మాట్లాడుతూ.. 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. క్యాబినెట్ నిర్ణయం పై గతంలో పెద్ద ఎత్తున ముదిరాజులు హర్షం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం చిత్ర పటానికి ముదిరాజు బిడ్డలు క్షీరాభిషేకం చేశారని గుర్తు చేశారు. ఇందిరమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు. 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాల వారందరికీ చేయూత దొరుకుతుందన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ముదిరాజు బిడ్డలు రుణపడి ఉంటారన్నారు.

# ఆశీర్వదించండి అండగా ఉంటా..

- కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి
- షాద్‌నగర్‌లో షాద్ నగర్ పట్టణ, ఫరూఖ్ నగర్ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం
- వంశీచంద్ రెడ్డి గెలుపుకై కార్యకర్తలు సన్నిద్ధం కావాలి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి




**నందిగామ, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)బీ** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే అండగా నిలబడతానని మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. వంశి చంద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా సోమవారం పట్టణ కేంద్రంలో ఫరూఖ్ నగర్ మండలం, షాద్ నగర్ పట్టణ కార్యకర్తల సమావేశాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నన్ను ఎంపీ అభ్యర్థిగా ఎన్నిక చేసిందని గెలిపించే బాధ్యత మీదే అన్నారు. నేను ఏ పదవిలో ఉన్న మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీ కష్టాల్లో పాలు పంచుకుంటాను అన్నారు. రాష్ట్రంలో మన ప్రజా ప్రభుత్వం ఉన్నదని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తొమ్మిదన్నరేండ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయని బిఆర్ఎస్ కు కాంగ్రెస్ ను ప్రశ్నించే నైతిక హక్కు లేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసి నిబద్ధత చాటుకున్నదని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నట్లుగానే, కేంద్రంలో అధికారంలో తెచ్చుకుంటేనే బిజెపి చేతిలో నిర్వీర్యమైన ఈ దేశాన్ని కాపాడుకునేందుకు, ప్రజలకు మంచి చేసేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ నుండి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కి రెండింతలు మెజార్టీ ఇవ్వడం కొరకు కార్యకర్తలు సన్నద్ధమన్నారు. దాంట్లో ఎలాంటి అతిశయం లేదని అన్నారు. కార్యకర్తలు అందరూ గ్రామాల్లో ఒక సైనికుల్లా పనిచేసి ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే ప్రతి పని, ప్రతి పథకం కూడా అమలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, రఘు, పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి కందివనం సూర్య ప్రకాష్, ఎంపిటిసిలు మాజీ సర్పంచులు వివిధ విభాగాల బాధ్యులు, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగదీశ్వర్ గౌడ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు మధులత, మరియు సీనియర్ నాయకులు బాలస్వామి, మోజెస్, పోశెట్టిగౌడ్, యాదగిరి, ఫారూఖ్, ఖాలీమ్, భిక్షపతి, రవీందర్, పుట్టం దేవి, సరిత, పర్వీన్, యస్మీద్, మహముదా లు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో జాయిన్ అయ్యారు. వీరితో పాటు సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అగ్రవాసు, సంగమేష్, రాజు, అరుణ, బాలస్వామి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ కమిటీ వారు చూసుకోవాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి కూకట్ పల్లి రామాలయంలో సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగు నీరు, చలువ పందిళ్ళు వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా నిర్వహించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే వేసవి తాపం వల్ల ప్రజలు ఇబ్బంది పెడుతున్న నేపథ్యంలో కూలర్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, చైర్మన్ తులసి రావు తదితరులు పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీ హయంలో జరిగిన

# అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించాలి

- డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ హయంలో ఎన్నో వేల కోట్లతో అభివృద్ధి పరిచామని రానున్న ఎంపీ ఎన్నికలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవన్ కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించే దిశగా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీల తో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ పాదయాత్ర చేయాలని నిర్ణయించారు. ఎన్నో వేల కోట్ల రూపాయలతో గత పదేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కార్పొరేటర్లు, ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సబియా గౌసుద్దీన్, పగడాల శిరీష బాబూరావు, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి ,మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సంతోష్, బిక్షపతి, ప్రభాకర్ గౌడ్, కృష్ణారెడ్డి, సురేష్ యాదవ్, అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, దర్శనం శాఖయ్య సెక్రటరీలు పాల్గొన్నారు.

### వీరాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన

# కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కమలమ్మ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన అభయ వీరంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, జోగిపేట్ భాస్కర్ చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేష్ చంద్ర, రాజు పటేల్, నాగభూషణం, రామ స్వామి, జగదీష్,మల్లేష్ ,రమేష్ సాగర్, కటిక రవి ,సాయి, సత్తి బాబు , సత్యనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మనోడు... మొనగాడే: 3 నెలల్లో 137 కోట్ల నిధులు

- షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ పై మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పొగడ్త

**కొత్తూరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే షాద్ నగర్ నియోజక వర్గానికి 137 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులను తెచ్చిన 'మనోడు మొనగాడే'నని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఉద్దేశించి స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం పట్టనంలోని ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వంశీ చంద్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలన్నారు. పార్లమెంటు, అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఉంటేనే అభివృద్ధి పెద్ద ఎత్తున జరగడానికి ఆస్కారం ఉంటుందని పార్లమెంటులో వంశి చంద్ రెడ్డి స్థానిక అసెంబ్లీలో వీర్లపల్లి శంకర్ మంచి జోడి ఉంటుందని అన్నారు.



## భజరంగ్ దళ్ వీర హనుమాన్ విజయ శోభయాత్ర వాల్ పోస్టర్ విడుదల

– సమాజంలో సేవ, సురక్ష, సంస్కార్ పెంపొందించడమే భజరంగ్ దళ్ లక్ష్యం

– తెలంగాణ ధర్మ ప్రసార్ కో కన్వీనర్ మధుర నేని సుభాష్



**అందోల్ , ఏప్రిల్15(ప్రజాజ్యోతి) :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల కేంద్రమైన జోగిపేటలో వీర హనుమాన్ మందిరంలో శ్రీ హనుమాన్ విజయ శోభయాత్ర వాల్ పోస్టర్ ను భజరంగ్ దళ్ కార్యకర్తలు సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ధర్మ ప్రసార్ కో కన్వీనర్ మధుర నేని సుభాష్ చందర్ హాజరయ్యారు. వాల్ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా సుభాష్ చందర్ మాట్లాడుతూ హిందూ సమాజాన్ని హిందు యువకులను చైతన్యవంతులను చేయుట కొరకు భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జోగిపేటలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. పాశ్చాత్య సంస్కృతి నుండి హిందూ యువకులను కాపాడుకోవడానికి భజరంగ్ దళ్ శాఖ సేవ, సురక్ష, సంస్కార్ అనే ఆలోచనతో పని చేస్తుందన్నారు. ధర్మానికి దూరమైన వారిని స్వధర్మంలోకి తీసుకురావడము, హిందూ ధర్మాన్ని రక్షించుట కొరకు భజరంగ్ దళ్ కార్యకర్తలు అనేక రకాల కార్యక్రమాలు చేస్తూ మఠం, మందిరాలను, గోమాతలను, గ్రంథాలను, సంస్కృతిని పరిరక్షణ చేస్తున్నారని అన్నారు. ఈ దేశ ధర్మం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అనేకమంది భజరంగ్ దళ్ కార్యకర్తల ఆశయాల సాధించుట కోసం పని చేస్తామని అన్నారు. అయోధ్యలో భవ్యమైన మందిర నిర్మాణం కొరకు భజరంగ్ దళ్ 1984 సంవత్సరం ప్రారంభమైందని, హిందువుల నిరంతరం పోరాటాల వల్ల భవ్యమైన రామ మందిరం నిర్మించుకున్నాం అని అన్నారు. ధర్మం వీడిన వారిని స్వధర్మంలోకి తీసుకురావడానికి భజరంగ్ దళ్ ఎంతో కృషి చేస్తుందన్నారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతులను చేయుట కొరకు భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 23 ఏప్రిల్ 2024 మధ్యాహ్నం 3 గంటలకు వీర హనుమాన్ మందిరం నుండి గౌని, పోచమ్మ టెంపుల్, మెయిన్ రోడ్, బసవేశ్వర విగ్రహం, పట్టణ పురవీధుల గుండా తిరిగి హనుమాన్ మందిరం వరకు యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ధర్మ ప్రసార్ చిరంజీవి, పులగం శ్రీనివాస్, భజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్, రోహిత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పెంజర్ల అనంత పద్మనాభ స్వామి

## ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వానం

– ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

– స్వామివారి కళ్యాణంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలి

– ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి

**కొత్తూరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** ఈనెల 17వ తేదీన కొత్తూరు మండలంలోని పెంజర్ల అత్యంత మహిమాన్విత అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉదయం 10:45 నిమిషాలకు శ్రీ సీతారాముల కళ్యాణం జరుగుతున్నట్లు ఆలయ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.అలాగే స్వామివారి కళ్యాణం లో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలి ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనితారెడ్డి తెలిపారు.



## ప్రజలంతా బిజెపి వెంటే: కొండా సంగీత రెడ్డి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):** ప్రజలు భారతీయ జనతా పార్టీ,నరేంద్ర మోడీ వెంటే ఉన్నారని కొండా సంగీతా రెడ్డి అన్నారు. ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పర్యటించిన ఆమె హాఫీజ్ పెట్ లోని మై హోమ్ జూవెల్ %ఽ% కల్కి హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ లో తన భర్త బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరఫున ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో ఓటులో పాల్గొని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి క ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.నిబద్ధతతో దేశ అభివృద్ధికి కృషి చేసిన నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆమె చెప్పారు.గత పది ఏళ్లలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కాలేదని బిజెపి అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రోడ్ల, డ్రైనేజీ,తాగునీటి సమస్యల పరిష్కారానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కృషి చేస్తారని ఆమె చెప్పారు.మే 13న ప్రజల వద్ద అధిక సంఖ్యలో పోలింగ్ లో పాల్గొనాలని కొండా సంగీతా రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో



శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ధైర్యానికి దోహదపడతాయి

– ఎస్బి పల్లి ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

– శ్రీకాంత్ స్మారక క్రికెట్ లీగ్ – ప్రారంభించిన జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ





**కొత్తూరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యానికి ఎంతగానో దోహదపడతాయని జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. కొత్తూరు మండలంలోని ఎస్బి పల్లిలో శ్రీకాంత్ స్మారక ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ హాజరై ప్రారంభించారు. టోర్నమెంట్ కు అవసరమైన క్రికెట్ కిట్లను క్రీడాకారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యతో పాటు క్రీడలకు సైతం సమయం కేటాయించాలని లేనట్లయితే విద్యార్థులకు మానసిక ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ఒత్తిడిని దూరం చేసి మానసిక ప్రశాంతతను చేకూర్చడం క్రీడలతోనే సాధ్యమని అన్నారు.క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఐకమత్యంగా మెలిగి టోర్నమెంట్ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి

– వి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్.దొడ్డ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి,గౌరవ అధ్యక్షురాలు మధులత,సీనియర్ నాయకులు బాలస్వామి, మోజెస్, పోశెట్టిగౌడ్, యాదగిరి, ఫారూఖ్, ఖాలీమ్, భిక్షపతి, రవీందర్, పుట్టం దేవి, సరిత, పర్వీన్, యస్మిద్, మహమ్మద్, సుమారు 100మందికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, అగ్రవాసు, సంగమేష్, రాజు, అరుణ, బాలస్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

– ప్రముఖ సినీ హాస్య నటులు బిత్తిరి సత్తి

– ఘనంగా ఆలూరు తక్షశిల ఉన్నత పాఠశాల 16 వ వార్షికోత్సవం



**చేవెళ్ల ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):** విద్యతోనే విద్యార్థులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ సినీ, హాస్య నటులు గాయకులు సామాజిక వేత్త బిత్తిరి సత్తి అలియాస్ కావలి రవికుమార్ అన్నారు. చేవెళ్ల మండల ఆలూరు గ్రామంలో తక్షశిల ఉన్నత పాఠశాల 16 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హాస్య పదాలతో మాటలతో ప్రజలను ,విద్యార్థులను కడుపుబ్బ నవ్వించారు. గతంలో తనకు ఆలూరు గ్రామంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళాజాత కార్యక్రమంలో అలాగే తెలంగాణ ఉద్యమం లో కాలికి గజ్జ కట్టి ఊరూరా గొంతెత్తి పాడిన నేపథ్యాలను వివరించారు. తాను కష్టపడి చదువుకుని అనేక కష్టాలను అనుభవించి ఈ స్థాయిలో ఉన్నానన్నారు. విద్యార్థులు గొప్ప చదువులు చదివి దేశానికి సేవలందించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద పెట్టుకున్న ఆశలను నెరవేర్చే విధంగా తాము ఎదగాలని సూచించారు. ఏ వ్యవస్థలో పనిచేసినా ఎంత ఎత్తుకు ఎదిగినా ఉన్న ఊరును, కన్నవారిని చేయూతనిచ్చిన వారిని మరిచిపోకూడదని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి ఉపాధ్యాయులు మరింత చేయూత నివ్వాలని కోరారు. 16 సంవత్సరాలుగా తక్షశిల ఉన్నత పాఠశాల ద్వారా ఎందరో విద్యావంతులను తయ్యారు చేసిన పాఠశాల చైర్మన్ విద్యారత్న జాతీయ అవార్డు గ్రహీత సయ్యద్ బాబర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యమంలో ఆలూరు , సింగప్పగూడ సర్పంచ్లు విజయలక్ష్మీ నర్సింలు, ఎండీ అలీభాయ్, ఆలూరు ఎంపీటీసీ శ్రీశైలం, సీనియర్ జర్నలిస్టులు కడమంచి ఆనంద్, జంగనోళ్ల మల్లేష్, గాయకులు నగేష్, నయీం, సున్నపు మాణిక్య ప్రభు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

### – బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):** రెండు తెలుగు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.రాబోయే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులను గెలిపించుకోవాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ ఎన్నికల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు తమ రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని అందుకు తగిన విధంగా మన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకులను మనం ఓటు వేసి గెలిపించుకోవాలని తద్వారానే మనకు రాజకీయ అధికారం దక్కుతుందని అన్నారు. ఈ రాజ్యాధికారం వల్ల మన భావి తరాల భవిష్యత్తు మరియు మనకు అందాల్సిన పథకాలు అన్ని సకాలంలో అందుతాయని బడుగు బలహీన వర్గాల వారంతా అభివృద్ధి చెందుతారని అన్నారు. కావున ఓటర్ మహాశయులారా ఖచ్చితంగా మీ ఓటు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకులకే వేసి గెలిపించగలరని పిలుపునిచ్చారు.

## రాంపూర్‌లో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ, శిఖర ప్రతిష్ట పూర్తి

### – వేదమంత్రాల నడుమ పూర్తయిన ప్రతిష్ట – వేలాధిగా తరలివచ్చిన భక్తజనం

### – ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ





**అందోల్, ఎప్రిల్15 (ప్రజాజ్యోతి) :** అందోల్ నియోజకవర్గ పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో నూతనంగా పునర్నిమించిన పెద్దమ్మ గుడిలో అమ్మవారి విగ్రహం, ఆలయం ముందు ధ్వజస్థంభ ప్రతిష్ట, మరియు శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు సోమవారం వేద పండితులచే శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామ శివారులో 161 జాతీయ రహదారి పక్కన గల ప్రఖ్యాతి గాంచిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించబడింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన అమ్మవారికి నూతన ఆలయాన్ని నిర్మించాలనే సంకల్పంతో గ్రామస్తులు, మరియు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అంతా కలిసి చర్చించుకుని రంగంపేట పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద స్వామి వారి ఆశీస్సులతో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆలయ పనులు పూ-ర్తవడంతో పున:ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. పున:ప్రతిష్ట లో భాగంగా మొదటిరోజు గణపతి పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన జరిపించారు. మొదటి రోజు కార్యక్రమానికి విచ్చేసిన రంగంపేట పీఠాధిపతులు మాధవానంద స్వామి వారు ఆశీస్సులు అందించి భక్తులనుద్దేశించి ప్రవచించారు. రెండవ రోజు ప్రతిష్ట కొరకు తెచ్చిన విగ్రహాలకు గణపతి పూజ, ఆవాహిత దేవత పూజ, మూలమంత్ర హవనములు, జలాధివాసం, షయ్యాదివాసం వంటి సంస్కారాలు నిర్వహించారు. కాగా మూడవ రోజైన సోమవారం గణపతి పూజ, ఆవాహిత దేవత పూజ, గర్త సంస్కారం, యంత్ర ప్రతిష్ట, ధ్వజ,శికర ప్రతిష్ట, మహాబలి హరణం, పూర్ణాహుతి కార్యక్రమాలు ప్రవీణ్ పంతులు ఆధ్వర్యంలో నిర్విఘ్నంగా జరిగాయి. అనంతరం వేధపండితులచే భక్తులకు తీర్థప్రసాద వితరణ, మహదాశీర్వచనాలు అందించారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు వెంటనే ఎస్ఐలు మారయ్య, మై బెల్లీ, పోలీస్ కానిస్టేబుళ్లు సత్యనారాయణ, శ్రీను, పవన్ తో కలిసి మార్కెట్ యార్డ్ గోదాం వెనుక పహారాలో ఉన్నారు. అయితే అదే సమయంలో గోదాం వెనుక నుంచి ఓ వ్యక్తి నడుచుకుంటూ రాగా సదరు వ్యక్తి ని పోలీసులు అనుమానుతునిగా భావించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచాల రోడ్డులో ఓ ఇంట్లో అద్దెకు ఉంటు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న నల్గొండ జిల్లాకు చెందిన కరంటోత్ రాకేష్ (19) ను గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిగా గుర్తించామని వారు పేర్కొన్నారు. అయితే సమీపంలోని కళాశాల విద్యార్థులకు ప్లాస్టిక్ కవర్లలో గంజాయిని విక్రయిస్తున్నాడని అతని వద్ద నుంచి 150 గ్రాముల గంజాయిని, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని కోర్టు ఆదేశాల మేరకు జైలుకు తరలించామని పేర్కొన్నారు.

### సెక్యూరిటీ గార్డ్ కార్మికునికి న్యాయం

## చేసిన బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ పరిధిలోని సన్ షియ మేనేజ్ మెంట్ సర్వీసెస్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి బలరాం యాదవ్ సెక్యూరిటీ గాడ్ గా పని చేస్తున్నాడు. కాగా కొన్ని అనువార్య కారణాలవల్ల డ్యూటీ మానేశాడు. సెక్యూరిటీ గార్డ్ కు రావలసిన గత ఫిబ్రవరి నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను బెదిరించి పంపించేవాడు. ఆ సెక్యూరిటీ కార్మికునీకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి వివరించాడు. ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సన్ షియా మేనేజ్ మెంట్ సర్వీసెస్ సెక్యూరిటీ సర్వీసెస్ కాంటాక్ట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి ఒక్క నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ బలరాం యాదవ్ కు రావాల్సిన వేతనాన్ని మానవత దృక్పథంతో ఇప్పించాడు. బలరాం యాదవ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

### భూగర్భ జలాలను తోడుస్తూ సొమ్ము చేసుకుంటున్నా

## అక్రమ వాటర్ ప్లాంట్‌లపై అధికారుల కొరడా

### – నిబంధనలను అతిక్రమించి వాటర్ ప్లాంట్‌ను కొనసాగిస్తే చర్యలు తప్పవన్న అధికారులు

### – హర్షం వ్యక్తం చేసిన బస్తీ వాసులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో గత కొన్నేళ్లుగా భూగర్భ జలాలను తోడేస్తూ లక్షల లీటర్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ చలామణి అవుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ లపై సోమవారం సంబంధిత విభాగం అధికారులు కొరడా జులిపించారు. పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బస్తీ వాసులతో కలిసి గత ఆదివారం పెద్ద ఎత్తున చేపట్టిన నిరసన దీక్ష, అదే విధంగా వారం రోజుల తర్వాత తిరిగి సోమవారం ఏర్పాటు చేసిన బస్తి వాసుల సమావేశంతో అధికారులు స్పందించారు. సమావేశం జరుగుతున్న సమయంలోనే పాపిరెడ్డి నగర్ బస్తి లో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను సీజ్ చేశారు. అధికారుల నిబంధనలను అతిక్రమించి ప్లాంట్లను కొనసాగిస్తే చర్యలు తప్పవని అక్రమ వాటర్ ప్లాంట్ నిర్వాహకులను హెచ్చరించారు. అక్రమ ప్లాంట్లను సీజ్ చేయించడంలో తనకు సహకరించిన బస్తి వాసులందరికీ, అధికార సిబ్బందికి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల తరఫున అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, అధ్యక్షుడు ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్, బస్తీ వాసులు చర్ల రామకృష్ణారెడ్డి, శోభా రెడ్డి, కె.వి రాజు, అనంత రాములు, చంద్రయ్య, రాజు, ఐలయ్య, కొండూరు యాదగిరి, కిరణ్, తిరుపతి రెడ్డి, కనక రెడ్డి, కేశవరెడ్డి, లక్ష్మి నారాయణ, సాయి రెడ్డి, అరుణ, లక్ష్మక్క, పద్మ, కె .పద్మ, కరుణ, లత, ప్రతాప్ రెడ్డి, శివ, శంకర్ రెడ్డి, సాయి, రవీందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కనకారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సరిలేరు నీకెవ్వరు

### – తాజా మాజీ సర్పంచ్ బ్యాగరీ సత్తయ్య హృదయం ఎంతో గొప్పది

### – గ్రామస్తులకు మంచినీళ్ల ఇబ్బందులు గుర్తించి సొంత బోరు ద్వారా మంచినీళ్లు



**కొత్తూరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని గూడూరు తాజా మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య హృదయం ఎంతో గొప్పది అని గూడూరు గ్రామస్తులు అన్నారు. గ్రామస్తులకు మంచినీళ్ల ఇబ్బందులు గుర్తించి తన సొంత బోరు ద్వారా మంచినీళ్లు ఇవ్వడానికి పైప్ లైన్ వేయడం జరిగింది.

# ఏఐటియుసిలో క్యాబ్ డ్రైవర్లు కార్మికులు చేరడం సంతోషం

– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు






శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి): నిరంతరం కష్టజీవుల తరపున శ్రామిక వర్గం తరపున పోరాడే కార్మిక సంఘం ఏఐటియుసి లో గచ్చిబౌలి నుండి విమానాశ్రయానికి నడిచే క్యాబ్ డ్రైవర్లు మరియు ఓనర్లు చేరడం శుభ పరిణామం అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు అన్నారు.సోమవారం నాడు గచ్చిబౌలి సర్కిల్లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పానుగంటి పర్వతాలు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు 1920లో ఏర్పడిన ఏఐటియుసి ఆనాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన నిలబడి ఈ దేశంలోని కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా దోపిడిదారులకు వ్యతిరేకంగా పరిశ్రమ యాజమాన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉందని ఆయన అన్నారు.ఏఐటియుసి ఏర్పడిన తర్వాతనే కార్మికులకు హక్కులు వచ్చాయని ఇప్పుడు పొందుతున్న హక్కులు చట్టాలు అన్ని ఆనాడు ఏఐటీయూసీ నాయకులు పోరాడి ప్రాణ త్యాగాలు చేయడం ద్వారానే ఈ చట్టాలు ప్రభుత్వాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు పోరాడి సాధించుకున్న చట్టాలను నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం వాటిని మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్ట సవరణలు చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.క్యాబ్ డ్రైవర్ల మీద అధికారుల వేధింపులు పోలీసులు ట్రాఫిక్ పోలీసులు నిరంతరం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి సమస్యల మీద భవిష్యత్తులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చందు యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది క్యాబ్ డ్రైవర్లు జైపాల్ రెడ్డి రాజు గోవింద్ బాబు మన్నన్ వినోద్,ఏఐటియుసి నాయకుడు కాసిం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్‌కు పౌర సన్మానం

– గత 40 ఏళ్లుగా సమాజిక సేవలో డాక్టర్ రాజ్ నారాయణ



హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) : ప్రముఖ సంఘ సేవకులు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గత 40 సంవత్సరాలుగా సమాజ సేవలో పూర్తి చేస్తున్నందుకు, అమెరికా వెళ తున్న సందర్భంగా సోమవారం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అమెరికాలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సంక్షేమం, అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాల పనితీరు గురించి చర్చిస్తారని తెలిపారు. రాజ్ నారాయణ ముదిరాజ్ ను సన్మానించిన వారిలో పాతబస్తీ శాంతి సంక్షేమ సంఘం దక్షిణ మండలం కార్యనిర్వాహక అధ్యక్షులు, విద్యావేత్త లయన్ జె.రామరాజు, హైదరాబాద్ నగర సైన్స్ ప్రభుత్వ అధికారి సీ.ధర్మేందర్ రావు, ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాశమని శ్యాంరావ్ ముదిరాజ్, ప్రముఖ సంఘ సేవకులు పి.మహేష్ తో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పాతబస్తీ సిటిజన్ కౌన్సిల్ కౌన్సిల్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# దేవునూర్‌లో బిజెపి ఇంటింటి ప్రచారం

– పార్లమెంటు ప్రభారి గంగారెడ్డి ఆద్వర్యంలో 128బూత్‌లో ప్రచారం



అందోల్, ఎప్రిల్15(ప్రజాజ్యోతి) : ఆందోల్ నియోజకవర్గం వట్పల్లి మండలం దేవునూరు గ్రామంలో 128 బూతులో బిజెపి పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ ప్రభారి గంగారెడ్డి వట్టిపల్లి మండల బిజెపి నాయకులతో కలిసి దేవనూరు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు మోడీ ప్రభుత్వం అందించిన పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కోట్లాది భారతీ–యుల 500ఏళ్లనాటి అయోధ్య రామమందిర నిర్మాణం అనే కల మన ప్రదాని మోదీ గారి వల్ల సాధ్యపడిందని, మరోమారు కమలం పూవు గుర్తుకు ఓటు వేయడం ద్వారా మోడీగారిని ప్రధానిగా గెలిపిస్తే దేశం అబివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని, అవినీతి రహిత పాలన, శాంతియుత వాతావరణం, అన్ని రంగాల్లో దేశాన్ని అగ్రస్థానంలో చూడాలంటే మోడీకి ఓటు వేయాలని ఓటర్లను కోరుతూ ప్రచారం చేసారు. సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ప్రభారి గంగారెడ్డి, అందోల్ అసెంబ్లీ కన్వర్ చంద్రశేఖర్, వట్టిపల్లి మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్, డైరెక్టర్ శ్రీశైలం, బూత్ అధ్యక్షులు వినోద్ లాల్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టిఎస్‌డి ఫలితాలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) : ఐ. ఎన్. టి. ఎస్. డి. పరీక్షలలో శ్రీ చైతన్య పాఠశాల, సర్దార్ పటేల్ నగర్, బాలికల రెసిడెన్షియల్ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థినులు మొదటి బహుమతిగా లెనోవా ట్యాబ్, మూడవ మరియు ఐదవ ర్యాంకులతో పాటు 42 మంది విద్యార్థినులు బంగారు పతకాలనూ, 10 మంది విద్యార్థినులు ప్రోత్సాహక బహుమతులు పొందగా, 79 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. వీరికి పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి, ఎ. జి. యమ్. శివరామ కృష్ణ, ఆర్. ఐ. పద్మజ. పాఠశాల కో ఆర్డినేటర్ – మురళీకృష్ణ, శివరామ్ . డీన్ శ్రీనివాస్. మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బడ్జెట్ పాఠశాలల సమస్యపై సీఎంకు ట్రస్మా నేతల వినతి

– ట్రస్మా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) : రాష్ట్రంలోని బడ్జెట్ పాఠశాలల సమస్యపై సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్(ట్రస్మా) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్.రెడ్డిలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలను చూసే దృష్టితోనే ప్రైవేట్ పాఠశాలలను ప్రభుత్వం చూడటం బాధాకరం అన్నారు. ప్రభుత్వపరంగా బడ్జెట్ పాఠశాలలకు ప్రోత్సాహం అందించాలన్నారు. సేవా రంగానికి వర్తించే చేసే టాక్స్ వసూలు చేయాలన్నారు. విద్యుత్ బిల్లును ఏ కేటగిరిలోకి మార్చాలని అన్నారు. పాఠశాలకు రక్షణ కల్పించాలన్నారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందజేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణ స్కీం వర్తింపజేసి ఒక్కొక్కరికి 250 గజాల చొప్పున స్థలాన్ని అందజేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న కఠిన తరమైన విద్యా చట్టాలను సరళీకృతం చేయాలన్నారు. వివిధ అంశాలపై సీఎంకు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. డిసిఐబి ఫీజును అన్ని జిల్లాల్లో ఒకే తరహాలో వసూలు చేయాలన్నారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పార్లమెంట్ ఎన్నికల తరువాత వివిధ శాఖల అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా కోశాధికారి కే.శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి చింతల రామచందర్, కే.అనిల్ కుమార్, ఎం.నాగయ్య, ఎం.లింగారెడ్డి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, ఆరుకాల రామచంద్రారెడ్డి, వీజే.రెడ్డి, ఆర్.రామ్ రెడ్డి, ఎస్.శేఖర్ రెడ్డి, బి.రాఘవ, కె.రామేశ్వర్ రెడ్డి, జి.నారాయణ రెడ్డి 31 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో బీజేపీ ప్రచారం షురూ

– కొండ విజయాన్ని ఎవరు ఆపలేరు

– బిజెపి మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి



చేవెళ్ల ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి): చేవెళ్లలో బీజేపీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని సోమవారం ప్రారంభించారు. బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కొడుకు విశ్వజిత్ రెడ్డి మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి తో కలిసి చేవెళ్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గం నుంచి కొండ కు భారీ మెజార్టీని అందిస్తామన్నారు. దేశ అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు కొండకు అండగా నిలుస్తాయన్నారు. మోడీ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని అన్నారు. కరోనా సమయం నుంచి ఇప్పటి వరకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారని తెలిపారు. దేశంలో మోడీ చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డికి తిరుగు లేదన్నారు. దేశానికి మూడోసారి మోడీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండ్లపొట్లపల్లి పాఠశాలకు బేబక్క డిజిటల్ టీవీ అందజేత

– మరిన్ని పాఠశాలలకు డిజిటల్ టీవీలను అందజేస్తా
– బేబక్కను సన్మానించిన పాఠశాల యాజమాన్యం





**రాజాపూర్ ఏప్రిల్ 15( ప్రజాజ్యోతి ):-** డిజిటల్ పద్ధతిలో విద్యార్థులకు విద్యా బోధన చేస్తే చదువుపై వారికి మరింత ఆసక్తి పెరుగుతుందని, డిజిటల్ క్లాసుల ద్వారా ప్రతి అంశం విద్యార్థులు సులువుగా అర్థం చేసుకోగలుగుతారని ప్రముఖ సింగర్, బేబక్క ఫౌండేషన్ ఫౌండర్ మాధవి నెక్కంటి పేర్కొన్నారు. సోమవారం రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల కు ఆమె డిజిటల్ టీవీ ని అందజేశారు. ఈ సందర్భంగా బేబక్క మాట్లాడుతూ. డిజిటల్ తరగతుల వల్ల విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరిగుతుందని, విద్యార్థులు చదువుపట్ల ఆసక్తి పెంచుకునేందుకు ఈ డిజిటల్ టీవీలను బహుకరించేందుకు ముందుకు వచ్చినట్టు ఆమె తెలిపారు. బేబక్క ఫౌండేషన్ ద్వారా కేవలం గుండ్ల పొట్లపల్లి గ్రామ పాఠశాలకే కాకుండా జడ్చర్ల నియోజకవర్గంలోని మరిన్ని పాఠశాలలకు ఈ డిజిటల్ టీవీలను అందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రోత్సాహం మేరకు, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్ సూచన మేరకు ఈ డిజిటల్ టీవీలను అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.అంతకుముందు విద్యార్థులకు పండ్లు స్వీట్లు, బిస్కెట్లు బేబక్క పంపిణీ చేశారు. పాఠశాలకు డిజిటల్ టీవీని అందజేయడం పట్ల పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు బేబక్కను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశి కళా రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీత శ్రీనివాస్ నాయక్, గుండ్ల పొట్లపల్లి మాసయ్య, గోవర్ధన్, రా జశేఖర్ రెడ్డి, తిరుపతి, శంకరయ్య, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ లక్ష్యాన్ని నేరవేర్చి మోడీ, షాలకు కానుక ఇస్తా

– బీజేపీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి కె మాధవీలత ధీమా



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** ఆబ్ కి బార్ హైదరాబాద్ అనే బీజేపీ లక్ష్యాన్ని ఈ ఎన్నికల్లో నేరవేర్చి మోడీ, అమిత్ షాలకు కానుక ఇస్తానని, అందుకు అన్నీ వర్గాలు తమతో సహాక రించాలనీ హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కె.మాధవీలత అన్నారు. ఈ మేరకు సోమవారం మాధవిలత జీయగూడలోని సమర్థ నారాయణ ఆశ్రమ కామధేను గోశాలలో గోవులకు పూజలు చేసి గోగ్రాసం సమర్పించారు. అనంతరం ఆశ్రమం ఆవరణలోని సీతా రామ ఆలయం, కాశీ విశ్వనాథ ఆలయం, వీర హనుమాన్ దేవాలయాల్లో పూజలు చేసి జీయగూడ నుంచి తన ఎన్నికల ప్రచార పాదయాత్ర కొనసాగించారు. ఎంసీహెచ్ కాలనీ, సంజయ్ నగర్, వాల్మీకి నగర్, ఇమాంపురా, దోర్భస్తీ, దుర్గానగర్, కురుమ బస్తీ, మల్లన్న వీధి, జోషి వాడి, 2జె బస్టాప్ కుల్సుంపురా ప్రాంతంలో పాదయాత్ర చేసారు. అబ్కీ బార్ హైదరాబాద్ ఈసారి హైద్ లక్ష్యం సాధించి మోడీకి, అమిత్ షాకు గిఫ్ట్ గా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలదే బీజేపీ ఒకే నినాదం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జుగల్ కిషోర్, దర్పల్లి నర్సింహ, ఎం.బాలకృష్ణ, వెంకటేష్ యాదవ్, రాజ్‌పోల్, యమన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరమ్మ గుడి విగ్రహ ప్రతిష్టాపన

– యెన్కెపల్లి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఊరంతా పండుగ సందడి
– 100 సంవత్సరాల చరిత్ర గల గుడిలో బోనాలతో గుడికి పూర్వ వైభవం
– ముదిగొండ జంగయ్య యాదవ్

**మొయినాబాద్, ఏప్రిల్ 15 :(ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మండలం యెన్కెపల్లి గ్రామంలో సుందరమ్మ గుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నాలుగు గంటల నుండి హెూమాలు, యాగాలు చేశారు. ముదిగొండ జంగయ్య ఆధ్వర్యంలో విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో బోనాలు నిర్వహించారు. 100 సంవత్సరాల క్రితం ఉన్న ఈ గుడిని ముదిగొండ జంగయ్య వచ్చి గుడిని కట్టించి, గ్రామదేవతలకు పూజలు, బోనాలు చేసి గ్రామంలో ఉన్న వాళ్లంతా చల్లగా ఉంటారని భావించి పెద్దల ఆచారం నుండి బోనాలు జరుపుకుంటారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం నిర్వహించి, సాయంత్రం వేళల్లో మహిళలు బోనాల ఉత్సవాలు ఊరేగింపు జరిపారు. గ్రామంలో పచ్చడి పంటలు పండాలని గ్రామ ప్రజలంతా క్షేమంగా ఉండాలని అమ్మవారిని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

– మునుగోడు ఎమ్మెల్యే, పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
– మన్నెగుడలో పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం
– ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన సమావేశం
– చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
– మీతోనే కలిసి ఉంటాను.. సేవ చేసే అవకాశం ఇవ్వండి
– భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరో 20 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మన్నెగూడ లోని బిఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్లో సోమవారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం, ఆర్కే ముఖ్య విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కేసీఆర్ ఇష్ట రీతిగా పరిపాలన కొనసాగించి బంగారు తెలంగాణను అప్పుల పాలు చేసి చిప్ప చేతికిచ్చారని విమర్శించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఆగమయిందని నియంతృత్వ బిఆర్ఎస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. బిజెపి అధికారం కోసం వ్యవస్థలను జేబు సంస్థలుగా మార్చే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు అపహస్యం చేస్తుందన్నారు. బిజెపి పదేళ్ల పాలల్లో ఏం చేసిందో చెప్పాలన్నారు. ప్రజల ఇష్టానికి అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఇబ్రహీంపట్నం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని 70 వేల మెజారిటీతో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలన్నారు. వచ్చేనెల 13 వరకు ప్రతి కార్యకర్త పనిచేసి కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈనెల 21న కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రానున్నారని నియోజకవర్గం నుంచి 50 వేల మంది తరలిరావాలని ఈ క్రమంలో నిర్వహించనున్న ర్యాలిని చూసి బిజెపి బిఆర్ఎస్ లకు మైండ్ బ్లాక్ కావాలన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. గత 10 ఏళ్ల కాలంలో రాష్ట్రం తో పాటు నియోజకవర్గం కూడా అభివృద్ధికి నోచుకోలేదని పైపెచ్చు అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకిచ్చిన మెజారిటీ కంటే రెట్టింపు మెజారిటీని కట్టబెట్టాలని అన్నారు..పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు కొనసాగుతుందని మీ వాడిగా ఉంటూ మీతో నడుస్తానని ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ నారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి, టిపిసిసి వార్ రూమ్ చైర్మన్ పవన్ మల్లాది, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాల లక్ష్మీ, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, జెడ్పిటిసి మహిపాల్, తుర్కయంజల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ, మున్సిపల్ అధ్యక్షులు కొత్త కుర్మ మంగమ్మ, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, రామ్ రెడ్డి, జడ్పిటిసిలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

# దప్పికను తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

– చలివేంద్రం ప్రారంభించిన మహమ్మద్ జావేద్



**యాచారం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** మండుతున్న ఎండల దృష్ట్యా బాటసారుల దప్పికను తీర్చేందుకై గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశామని జావేద్ అన్నారు. మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో సోమవారం మహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో మొదటిసారిగా తాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రంలో ప్రతిరోజు శుద్ధమైన నీటిని అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం సమిష్టిగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ధార గణేష్, బురాన్ జావేద్, రమేష్ నిరంజన్ రెడ్డి, చందు, మణికంఠ, ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మన్ననలు పొందిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

## – ప్రణాళిక బద్ధంగా చేస్తే ఏదైనా సాధ్యం అవుతుంది




**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్15(ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి మన్ననలను పొందిన ఎమ్మెల్యేగా వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి ప్రత్యేక గుర్తింపును పొందారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారు పేర్కొన్నారు.సోమవారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పెద్దమందడి, ఖిల్లా ఘన్నపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి గొప్ప నిబద్ధతగల నాయకుడని ప్రజలకు మంచి చేయాలనే తపన తప్ప ఎక్కడ ఎలాంటి ఆలోచన లేని వ్యక్తులలో మేఘారెడ్డి ఒకరిని మల్లు రవి పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గంలో మేఘా రెడ్డి నిర్వహించే కార్యక్రమాల వల్ల ప్రజలకు ఒక నమ్మకం కలుగుతుందని ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఏ నాయకుడైన గొప్ప లీడర్ గా తయారవుతాడని ఆయన అన్నారు.నేడు వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఒక శక్తిగా తయారైందని కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడం ఎవరివల్ల కాదని ఆయన అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను తెలుసుకోవడం ఒక నిబద్ధతగల నాయకుడికే సాధ్యమవుతుందని ఆయన అభివర్ణించారు.40 ఏళ్లుగా రాజకీయం చేసిన నాయకుడిగా గుర్తింపు ఉన్నా ..ప్రజల మన్ననలు పొందకపోతే అలాంటి రాజకీయ జీవితం చెప్పుకోవడానికి తప్ప దేనికి పనికిరాదని ఆయన అన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదిగితే...వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డికి ప్రత్యామ్నాయంగా మేఘ రెడ్డి నిలబడి విజయం సాధించారని ఆయన పేర్కొన్నారు.ఒక ఎమ్మెల్యే నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి పనులు చేయాలో అలాంటి పనులు మేఘ రెడ్డి చేసి చూపుతున్నారని కేవలం ఏడాది కాలంలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందుతుందని ఆయన గంటపదంగా పేర్కొన్నారు.ఎంపీగా గెలిచిన వెంటనే వనపర్తి నియోజకవర్గాన్ని ప్రత్యేక అసెంబ్లీగా గుర్తింపు తీసుకువచ్చేందుకు మొదటి ప్రయారిటీగా వపర్తిని తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.భావితరాలకు ఉపయోగపడే విద్య, వైద్యం, భారీ నీటిపారుదల, రైల్వే లైన్, జాతీయ రహదారులు, స్కిల్ డెవలప్మెంట్ ,ఆర్మీ రిక్రూట్మెంట్ ,రిజర్వ్ పోలీసు, ఆర్మిక్రూట్మెంట్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో కలిసి చేపడతానని ఆయన హామీ ఇచ్చారు.రైతులకు పంటల భీమా, రైతు రుణమాఫీని అందించేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారని ఆయన అన్నారు.బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పునాదులతో సహా కదిలిపోయిందని నాడెన్నడో పాలమూరు జిల్లాలో కట్టిన సరళ సాగర్ మాత్రం నేటికీ చెక్కుచెదరలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పనులకు ఇదే నిదర్శనం అని ఆయన అన్నారు.అడవిలో ఉన్న ఆలయంలో ఉన్న రాముడి గొప్పదనం రాముడిదేనని కేవలం బీజేపీ పార్టీ మాత్రమే రాముడు పేరు చెప్పుకొని తన రాజకీయ మనుగడను కొనసాగిస్తుందని అలాంటి పార్టీని నమ్మి మనం మోసపోకూడదని ఆయన అన్నారు.రైతులకు రుణమాఫీ లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే దేశంలోని బడా బాబులు చేసిన కోట్ల రూపాయల అప్పులను మాఫీ చేసిన ఘనత కేవలం బిజెపికి మాత్రమే ఉందని మల్లు రవి విమర్శించారు.వనపర్తి నియోజకవర్గానికి మేఘారెడ్డి లాంటి ఎమ్మెల్యే ఉండగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని,ప్రజల ఇబ్బందులు తెలుసుకునేందుకు మేఘ రెడ్డి అహర్నిశలు శ్రమ పడుతున్నాడని,ఇందులో ఎలాంటి సందేహం లేదని, మెఘ రెడ్డిని గెలిపించిన విధంగానే తనను కూడా ఎంపీగా గెలిపిస్తే ఇద్దరం కలిసి వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఖిల్లాఘన్నపురం మండలం అల్లమాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మల్లు రవి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఖిల్లాఘన్నపురం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు,ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు,ఎంపీపీలు,జెడ్పిటిసిలు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వీల్ చైర్ అందజేసిన జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,



**శివంపేట ప్రజాజ్యోతి:** దురదృష్టశాత్తు రోడ్డు ప్రమాదంలో కాలు పొడగొట్టుకున్న అవుసుల సత్యనారాయణ కు వీల్ చైర్ అందజేసిన జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,శివంపేట మండల రత్నాపూర్ గ్రామాలు చెందిన మాజీ వార్డు సభ్యుడు ఆవుసుల సత్యనారాయణ రోడ్డు యాక్సిడెంట్ లో కాలు విరగడంతో ఆర్థిక పరిస్థితులతో బాధపడుతున్న విషయాన్ని సన్నిహితుల ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారిని పరమర్శించి తన సొంత నిధులతో ట్రైలి సైకిల్,అలాగే ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి,మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్,బొగ్గుల విజయ్,కుమార్,వార్డు సభ్యుడు చెర్విలా అశోక్,కుమార్,సోమన్న గారి రవీందర్ గౌడ్,సార శ్రీకాంత్,బొగ్గుల కుమార్,చాకలి రాములు,బ్యాగారి నరేందర్,తదితరులు పాల్గొన్నారు

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## – ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):** ఆచరణ సాధ్యం కానీ గ్యారెంటీ హామీలును ఇచ్చి, అధికా రంలోకి వచ్చాక వాటి అమలులో కాంగ్రెస్ ప్రభు త్వం ఘోరంగా విఫల మైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి విమర్శించారు. సోమ వారం ఈస్ట్ ఆనంద్ బాగ్ , గౌతంనగర్ డివిజన్ లలో బిఆర్ఎస్ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశా లకు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి తో కలిసి హాజరైనా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, బిఆర్ఎస్ సత్తాను మరో మారు చాటాలని పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ విజ యానికి పార్టీ శ్రేణులు సైని కుల వలే పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెం టీల అమలులో విఫల మైందని విమర్శించారు. దీనిని ప్రజలలోకి విస్తృ తంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్య ర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లా డుతూ...ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ను భారీ మెజా రిటీతో గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి రైల్వే చక్రబంధం నుండి విముక్తి పొందాలన్నా , మల్కాజిగిరి మరింత అభివృద్ధి చెందాలన్నా 'కారు' గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపిం చుకుని 'కేసీఆర్'కు కానుక ఇద్దామన్నారు. ఈ కార్య క్రమంలో మల్కాజిగిరి నియోజక వర్గం ఎన్నికల ఇన్ ఛార్జీ నందికంటి శ్రీధ ర్, సీనియర్ నేతలు బద్దం పరుశు రాంరెడ్డి, రావుల అంజయ్య, గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సిం గ్ రావులు మాట్లాడు తూ..కార్యకర్తలే బీఆర్ ఎస్ పార్టీకి వెన్నెముక అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, వారిని గౌరవించుకుంటూ బీఆర్ ఎస్ పటిష్టత, గెలుపు కోసం శ్రమించాలని పిలు పు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ కృష్ణగౌడ్, జేఏసి వెంకన్న, బైరు అనిల్,పరమేశ్, మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల రాము యాదవ్, మండలి చిన్నా యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్,పల్లె విజయకుమారి,కాటం రాజు, సిద్ధిరాములు, జస్వీర్ సింగ్,అనితా , భాగ్యలత, పద్మ , లీలా, వాసు, నర్సింగ్ రావు, నవీన్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'కమలం'..గుర్తుకు ఓటు..మల్కాజిగిరి అభివృద్ధికి చోటు

## – కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



**మౌలాలి, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):**'కమలం'..గుర్తుకు ఓటు.. మల్కాజి గిరి అభివృద్ధికి చోటు అని మౌలాలి డివిజన్ కార్పొరే టర్ గున్నాల సునీత శేఖ ర్ యాదవ్ అన్నారు. తెలంగాణ ఉద్యమ నేత , మాజీ మంత్రి, బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవ డం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆమె బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని కోరు తూ మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కె సొసైటీ కాలనీలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేట ర్ మాట్లాడుతూ...ఈటెల రాజేందర్ మల్కాజిగిరి నియోజక వర్గంలోని అల్వాల్ ప్రాంతానికి చెం దిన వారన్నారు. గతంలో హుజురాబాద్ లో ఎమ్మె ల్యేగా పోటీ చేసి గెలిచా రని, ప్రస్తుతం శామీర్ పేట లో నివాసం ఉంటున్నార ని తెలిపారు. ఆయన మల్కాజిగిరి లోకల్.., తెలంగాణ ఉద్యమ నేత అని,మాజీ మంత్రి గా 'కరోనా' వంటి విపత్కర సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి తన సేవలం దించిన గొప్ప నాయకు డని కొనియాడారు.పక్కా లోకల్ అయిన ఈటల రాజేందర్ అన్నను నాన్ లోకల్ అని దుష్ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్య ర్థి రాగిడి లక్ష్మారెడ్డి వరం గల్ నుంచి వలస వచ్చిన నాన్ లోకల్ అభ్యర్థి అన్నారు.అలాగే కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేంద ర్ రెడ్డి కూడా, చేవెళ్ల నుంచి మల్కాజిగిరికి పారాషూట్ తో దిగిన వాళ్లేనన్నారు. వీళ్ళే నాన్ లోకల్ అన్నారు. రింగ్ రోడ్డుకి ఎనిమిది కిలోమీ టర్ల దూరంలో 30 ఏళ్ళ నుంచి శామీర్ పేట్ లో ఉ ంటున్న రాజేందర్ అన్న నాన్ లోకల్ ఎలా అవుతా రని కార్పొరేటర్ ప్రశ్నించా రు. ఆయన ఇల్లు శామీర్ పేటలో ఉంది.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అంటే మల్కాజిగిరి లోక్ సభ పరిధిలోకి వస్తది అన్నా రు. అమెరికాలో ఐదు సంవత్సరాలు ఉంటేనే గ్రీన్ కార్డు వస్తది. 30 సంవత్సరాల నుంచి మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఈటెల రాజేందర్ పక్కా లోకల్ అని, నాన్ లోకల్ అని దుష్ప్రచారం చేస్తున్న బిఆర్ ఎస్ , కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి, వచ్చే ఎన్నికల్లో ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని కార్పొరేటర్, మౌలాలి డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ మహి ళా అధ్యక్షురాలు రాధ, అరుణ, సుజాత, అలి వేలు,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

– కాంగ్రెస్ కండువా కప్పుకున్న పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాధర్, ఆనందరావు





**శివంపేట ప్రజాజ్యోతి:** నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సోమవారం నాడు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో నర్సాపూర్ నియోజకవర్గంలో రాజకీయలు ఒకసారి గా వేడెక్కాయి,సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ అని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు,సోమవారం నాడు మదన్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేయడంతో నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి మండల్ నుండి తన సన్నిహితులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు,శివంపేట మండలంలోని పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు,శివంపేట మండలం నుండి పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగాధర్,సీనియర్ నాయకులు ఆనందరావు మదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు,వీరందరినీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి,డిసిసి ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు,లు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలహీన వర్గాల బిడ్డ నీలం మధు గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,సీనియర్ నాయకుడు వారల గణేష్,వెంకటేష్,కృష్ణ,నాగేష్,బి, నాగేష్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభులింగం గౌడ్,ఆంజనేయులు, అరుణ్, ముత్యాలు, ఆనంద్, రాష్ట్ర సీనియర్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, ఉన్నారు.

## డాక్టర్ సత్యంగౌడ్‌కు జాతీయస్థాయి మయూరి పురస్కారం ప్రధానం



**హుస్నాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి రచయిత, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, సంపూర్ణ ఆధ్యాత్మిక బోధన గురువు, బ్రహ్మశ్రీ తత్వవేత్త డాక్టర్ నాగుల సత్యం గౌడ్ కు జాతీయస్థాయి మయూరి పురస్కారాన్ని ఉగాది పండుగ పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ సంస్థ వేదిక, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి మయూరి పురస్కారానికి ఎంపిక చేసి హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ మీటింగ్ హాల్లో సోమవారం సత్యం గౌడ్కు బహుకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు శాలువా కప్పి, జ్ఞాపకను,గురు కిరీటాన్ని గోల్డ్ మెడల్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు రాజకుమార్ తోపాటు పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సత్యంగౌడ్ సామాజిక సేవలు, వారి సామాజిక రచనలు, ఆధ్యాత్మిక బోధనలు ముఖ్యంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థుల ప్రయోజనం కోరుతూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి ప్రయోజకుడిగా ఎదిగి చదువు తోపాటు సమాజ సేవలో భాగస్వాములై మనం ఏర్పరచుకున్న మానవతా విలువలు పెంపొందించుకోవాలి అనే పలు ప్రధాన అంశాల మీద సెమినార్లు ఇస్తున్న నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయమన్నారు. అనంతరం సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ దృక్పదాన్ని అలవర్చుకొని మానవ జన్మను సార్థకం చేసుకోవాలని సూచించారు. స్వలాభం సంతృప్తి ప్రధానం కాదని, సాటి మనిషి మేలుకోరడంలోనే మానవత్వం దాగి ఉందన్నారు. ప్రతి ఒక్కరు, మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ, విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సభాధ్యక్షులు శాంతి కృష్ణ సంస్థ వ్యవస్థాపకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత, సరస్వతి మాత ఉపాసకులు బ్రహ్మశ్రీ విశ్వ కళ విరాట్ డాక్టర్ వంగల శాంతి కృష్ణచార్యుల తోపాటు ముఖ్య అతిథులు విశ్రాంత హైకోర్టు జస్టిస్ డాక్టర్ బెజ్జారం చంద్రకుమార్, బ్రహ్మశ్రీ కన్నకంటి వెంకటరమణ సంయుక్త సంచాలకులు సమాచార పౌర శాఖ, ఐఏఎస్ విశ్రాంత మానేపల్లి సుబ్రహ్మణ్యం, డాక్టర్ గౌరీ శంకర్ పూర్వ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అధికార భాష సంఘం దైవజ్ఞాన శర్మ , సరస్వతి మాత ఉపాసకులు, డాక్టర్ గాయత్రి సురేష్ రెడ్డి, సామాజిక కార్యకర్త డాక్టర్ ఎస్ అనిల్ కుమార్ శర్మ, సౌత్ ఇండియా చైర్మన్ నేషనల్ సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ కటకం రాజేంద్రప్రసాద్, పెండట సోము, రంగశెట్టి రమేష్, అడ్డంకి కృష్ణమాచారి, మానపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ పాడి శెట్టి విష్ణువర్ధన్, బ్రహ్మశ్రీ తుమ్మనపల్లి పూర్ణచంద్ర చార్యులు, పాడిశెట్టి గోపి నాదాచార్యులు, జిలకర వెంకన్న, కనుగుల మోహన్, యాదగిరి గౌడ్, తాళ్లపల్లి స్వాతిక, వేములవాడ రాధిక, ప్రముఖ కవి రచయిత కృష్ణమాచార్య, కళాకారుని రమాదేవి, కోమల కీర్తి, ప్రముఖ కవి రచయిత మహానటుడు తెన్నటి మాస్టర్ గౌరీ శంకర్, లక్ష్మి నరసింహ స్వామి, పోలిశెట్టి విష్ణువర్ధన్, ప్రముఖ ఆర్టిస్టు సామాజికవేత్త పంజాల నిహారిక, కవి రచయిత నటులు దీక్షితులు, మోహన్ రావు, ప్రముఖ కవి రచయిత ఎస్ ఎఫ్ ఎస్ కొండ మోహన్ రావు, డాక్టర్ పోలోజు భాస్కరాచార్యులు, ప్రముఖులు విద్యావేత్తలు, నాయకులు సత్యం గౌడ్ ను ఘనంగా సత్కరించారు.

# బఫర్ జోన్ లో నిర్మాణాలపై ఆక్షేపణ



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక (కుకునూరు పల్లి) :** బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం నేరమని, అందులో ఎలాంటి కట్టడాలు, శాశ్వత నిర్మాణాలు చేపట్టినా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కుకునూరుపల్లి తహాసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. కుకునూరు పల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలోని బంధం చెరువులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాంపౌండ్ వాల్, వాటర్ ట్యాంకు నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో తహసిల్దార్ అక్కడికి వెళ్లి పరిశీలించారు. వెంచర్ ప్రతినిధులు నిర్మిస్తున్న ట్యాంకు, కాంపౌండ్ వాల్ పట్టా భూమిలో నిర్మిస్తున్నప్పటికి అవి బఫర్ జోన్ పరిధిలోకి వస్తాయని ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్ తెలిపారు. చెరువు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడి ఇరిగేషన్ శాఖ అధికారుల సూచన మేరకు ఆయా కట్టడాలు నిర్మించడం ఆపేయమని వెంచర్ ప్రతినిధులకు తెలిపారు. అదే విధంగా బఫర్ జోన్ పరిధిని గుర్తించి హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని మండల సర్వేయర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, ఇరిగేషన్ శాఖ అధికారులు, చిన్న కిష్టాపూర్ గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ వెంటనే క్షమాపణ చెప్పాలి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి** మంత్రి ప్రోగ్రాం లో తనకు కుర్చీ ఇవ్వలేదని మీడియా ముందు ఏడ్చిన కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మికి బిఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక ను గాని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును ని, బి ఆర్ ఎస్ పార్టీని కానీ విమర్శించే స్థాయి లేదని సిద్దిపేట బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు మండిపడ్డారు. ఒక మహిళ అయిఉండి సాటి మహిళను వ్యక్తిగతంగా విమర్శించడం, మేకప్ గురించి మాట్లాడడం తన మూర[illegible]త్వం అని మండిపడ్డారు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాల్లు మాట్లాడారు. నిన్న దుబ్బాకలో జరిగిన ఓ మీడియా సమావేశంలో తమ పార్టీ నాయకురాలు అయిన కత్తి కార్తీకపై, మాజీ మంత్రి హరీష్ రావు పై కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.. అన్ని రంగాలలో సిద్దిపేటను ముందు వం-సలో నిలిపిన హరీష్ రావును.సిద్దిపేట కు హరీష్ రావు ఏం చేశాడు అనడం హాస్యాస్పదమన్నారు.. కత్తి కార్తిక, హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే ముద్దం లక్ష్మీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తమ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మాని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దృష్టి సారించాలని హితవు పలికారు.మహిళలకు ఇస్తా అన్న 2500, స్కూటీ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు..బిఆర్ఎస్ పార్టీ ని కత్తి కార్తీకను, హరీష్ రావు ని విమర్శిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మహిళా విభాగం నాయకులు నరసమ్మ, సువర్ణ లక్ష్మి, సునీత, నాగవ్వ, తదితరులు పాల్గొన్నారు

# వడ దెబ్బతో.. రైతు మృతి

– మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



**కోహెడ, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)** కోహెడ మండలం కూరెళ్ళ గ్రామంలోని ఐకెపి సెంటర్లో వడ్లు ఆరబెట్టి తాలు పడుతుండగా వడదెబ్బ తగిలి పేద రైతు మృతి చెందిన సంఘటన గ్రామస్థులను కలచివేసింది. వివరాల్లోకి వెళితే.. కూరెళ్ళ గ్రామానికి చెందిన పేద రైతు చిట్యాల శంకరయ్య(55)కు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇతరుల నుండి మరో 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ఎంతో ఆశతో దాదాపు రెండు లక్షల రూపాయలు అప్పు చేసి వరిపంటను సాగు చేసాడు. అదేం ఖర్మమో ఈ సంవత్సరమే భూగర్భ జలాలు అడుగంటి, పంటకు తెగుళ్ళు తగిలి పంట దిగుబడి సరిగా రాక వచ్చిన కొద్దిపాటి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లో ఆరబెట్టి తాలు వేరు చేసే క్రమంలో సోమవారం ఉదయం నుండి సాధారణం కంటే ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో వడ్లు పడుతున్న శంకరయ్య వడదెబ్బ తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అప్పటిదాకా తమతో కలిసి చలాకీగా మాట్లాడుతూ వడ్లు పట్టిన వ్యక్తి వడదెబ్బతో హఠాత్తుగా మరణించడం పట్ల స్థానిక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. వడదెబ్బతో మృతి చెందిన నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక తాజా మాజీ సర్పంచ్ గాజుల రమేష్ తో పాటు గ్రామస్థులు కోరుతున్నారు.

## రక్త దాన శిబిరానికి విచ్చేయండి: ప్రాణ దాతలుగా మారండి

**పరిగి, ఏప్రిల్ 15 : (ప్రజా జ్యోతి)** పరిగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్. పి. కోటి రెడ్డి ఆదేశానుసారం నేడు ఉదయం 0800 గంటలకు పరిగి పట్టణంలో ఎ.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో రక్త దాన శిబిరంను నిర్వహించడం జరుగుతుందని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. రహదారులలో రక్తాన్ని చిందించకండి రక్త దాన శిబిరంలో రక్తాన్ని దానం చేయండి అని తెలిపారు. ఇట్టి రక్త దాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.



## ఆగస్టు15 లోపే రైతులకు రెండు లక్షల రుణమాఫీ - సీఎం రేవంత్ రెడ్డి

- నారాయణపేట కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం ప్రకటన
- మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి గెలిపించండి
- నారాయణపేట మున్సిపాలిటీకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి నిధులు మంజూరు చేసే బాధ్యత నాది:సీఎం
- రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేస్తానని హామీ





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్15:**నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ మహబూబ్నగర్ అభ్యర్థి చల్ల వంశీ చంద్ రెడ్డి గెలిపించండి అని జనాజాతర సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు.తెలంగాణ రాష్ట్రం ప్రజలను కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వానికి టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ బిడ్డ కవిత బెయిల్ కోసం 5 ఎంపీ సీట్లను బిజెపి ఇచ్చిన సుపారికి కేసీఆర్ అమ్ముకున్నాడని రేవంత్ రెడ్డి ఆరోపించారు.ఆగస్టు 15 నాటికి కాంగ్రెస్ పార్టీ మేని ఫోస్టోలో పేర్కొన్న విధంగా రైతులకు రెండు లక్షల రు-ణమాఫీని చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ముదిరాజులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 15 ఎంపీ సీట్లను గెలిపించండి బీసీ డీ నుంచి బిసి ఏ లోకి మార్చి,మూడు నెలలలో మంత్రివర్గంలో ముదిరాజులకు అవకాశం కలిపిస్తానని హామీ ఇచ్చారు. మాదిగలకు సుప్రీంకోర్టులో ప్రత్యేక లాయర్లను పెట్టి వాదించి,ఏబిసిడి వర్గీకరణకు కృషి చేస్తానని బిజెపిని నమ్మకండి అని కాంగ్రెస్ని గెలిపించమని ఆయన కోరారు.పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అభివృద్ధిలో మీ పాలమూరు బిడ్డగా తెలంగాణ బిడ్డగా అండగా ఉంటానని ఆయన కోరారు.గొల్ల కురుమల నాయకురాలు సరితను ఓడించి,మోసం చేసిన డీకే అరుణ బిజెపికి కాకుండా గద్వాలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయినా తన అల్లుడు ని గెలిపించిందని ఆయన డీకే అరుణపై దుయపట్టారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఇస్తానని మాట తప్పి పాలమూరు ప్రజలను నట్టేట ముంచిందన్నారు. పది సంవత్సరాల నుండి వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ ఆగిన డీకే అరుణ ఒక్క మాట వారి బిజెపి ప్రభుత్వాన్ని అడగలేదు అన్నారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నాయకుడు మంచి మనసున్న నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ అన్నను భారీ మెజార్టీతో గెలిపిద్దామని కార్యకర్తలను ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ పార్లమెంట్ ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి జివిఆర్,మన్నెం శ్రీనివాసరెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సలీం,యు మహేష్,మాజీ ఎంపీపీ శివారెడ్డి, కోయిలకొండ దళిత నాయకులు సంపత్ కుమార్,నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అందోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాంబాబు జన్మదిన వేడుకలు



**అందోల్, ఎప్రిల్15 (ప్రజాజ్యోతి) :** అందోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల రాంబాబు పుట్టినరోజు సందర్భంగా సోమవారం ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయన జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ అందోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల రాంబాబు జన్మదినం సందర్భంగా యూనియన్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారికి కేక్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందోల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాంబాబుకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ట

**పాలకుర్తి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):-** వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు సోమవారం శ్రీసీతా రామచంద్ర స్వామి వారికి అభిషేకం,అంకురార్పణ, యాగశాల ప్రవేశం,అగ్ని ప్రతిష్ట, ద్వారా తోరణ ధ్వజ కుంభారాధనలు మహా వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.హా



## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

- 108 లీటర్ల ఆవు పాలుతో ఏకాదశ రుద్రాభిషేకం





**పాలకుర్తి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):-** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని "ఆరుద్రోత్సవం" కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణలహోమధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఆదివారం రాత్రి 9 గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవు పాలు 108 లీటర్ల తో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ. వైభవంగా నిర్వహించారు.ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలు నిర్వహించిన భజనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఖనిలో 18న జిల్లా సదస్సు

- డిహెచ్పిఎస్ రాష్ట్ర సమితి సభ్యులు దినేష్



**గోదావరిఖని, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** గోదావరిఖని గంగానగర్ స్వాగత్ ఫంక్షన్ హాల్ లో డిహెచ్పిఎస్ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న ఉదయం 10 గంటలకు 2024 పార్లమెంట్ ఎన్నికలు – సామాజిక శక్తుల కర్తవ్యం అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు సమితి రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్ తెలిపారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావ్ భవన్ లో సమితి కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ మే 13న జరిగే తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రానున్న ఐదేళ్లు దేశ ప్రజల భవిష్యత్తు నిర్దేశిస్తాయన్నారు. దళితులు,గిరిజనులు,బలహీన వర్గాలు, మైనార్టీ పేదలందరికీ రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం, ఫెడరలిజం, లౌకికతత్వం వంటి రాజ్యాంగ మూల స్తంభాలు మిగిలి ఉంటాయా లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు కాకుండా లౌకిక శక్తులకు ఓట్లు వేయాలన్నారు.దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని లూటీ చేస్తూ దేశ సంపదను పూర్తిగా కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని ఆరోపించారు. 10 ఏళ్ల అధికారంలో కేవలం అట్టడుగు బలహీన వర్గాలు, దళితులు, మహిళలపై తీవ్రస్థాయిలో దాడులు, దౌర్జన్యాలు జరిగాయన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో 300 రెట్లు దళితులపై దాడులు పెరిగాయని విమర్శించారు.బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో మనువాదం, మతోన్మాద శక్తులను ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కందుకూరి రాజారత్నం, ఎర్రల రాజయ్య, శనిగరపు చంద్రశేఖర్, రాజేశ్వర్ రావ్ పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రానికి చేసింది శూన్యం

- బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు - రాజ్యాంగాన్ని పరిరక్షించే పార్టీ కాంగ్రెస్ పార్టీ

- పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్ లు ఒక్కటే - కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి






**పాలకుర్తి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):-** కేంద్రంలోని అధికార పార్టీ బీజేపీ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రానికి చేసింది శూన్యం అని, బీజేపీ కి ఓటు వేస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాలులో సోమవారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీహరి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన లేడీ సింగం యశస్విని రెడ్డి అని కొనియాడారు. ఎర్రబెల్లి దయాకర్ రావు కు చిన్న మెదడు చితికి పోయి బిత్తిరి బిత్తిరి మాట్లాడుతున్నారని, ఎర్రబెల్లి ఓటమిని మేం ఊహించలేదని దయాకర్ రావు ఆత్మహత్య చేసుకునే ఓటమి పాలైన నాయకుడని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది శూన్యం అని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రధాని అయి-ంతే రాజ్యాంగాన్ని రద్దు చేసి నూతన రాజ్యాంగం ఏర్పాటు చేస్తామని చెప్పడం దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ల అభివృద్ధిని అడ్డు కోవడం జరుగుతుందని గుర్తు చేశారు. మణిపూర్ రాష్ట్రంలో అత్యాచారాలకు గురై ప్రాణాలు కోల్పోయిన ఎన్నో అల్లర్లు చెలరేగిన ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. విప్లవ పోరాటాల గడ్డ పాలకుర్తి అని అభ్యుదయ భావాలు కలిగిన చైతన్య వంతులు పుట్టిన ఈ ప్రాంతంలో మనువాద బావజాలం కలిగిన బిజెపికి ఓటు వేయకుండా ఓడించాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా పాలకుర్తి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు మంత్రి పదవి ఇప్పించానని చెప్పుకుంటున్న ఎర్రబెల్లి చదువు రాని మూరు□డు అని చదువు ఉంది కాబట్టే మంత్రి పదవులు వరించాయని గుర్తు చేశారు. దయాకర్ రావు స్వభావం అందితే జుట్టు అందకపోతే కాళ్ళు పట్టుకుని మొకరిల్లుతాడని దుయ్య బట్టారు. యశస్విని రెడ్డిని ఆశీర్వాదించిన పాలకుర్తి ప్రజలు తన కూతురు కావ్యను ఎంపీగా గెలిపించాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ ప్రత్యక్ష రాజకీయాలు నాకు కొత్తే కానీ సేవ చేసే గుణం తన తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న వచ్చిందని తెలిపారు. కడియం ఫౌండేషన్ తరపున ఎంతో మంది విద్యార్థులకు నిరుపేదలకు ఎన్నో సేవలు చేశామని అన్నారు. అంబేద్కర్ దయ వల్లే ఈ స్థాయిలో ఉన్న అని అన్నారు. నేను పక్కా లోకల్ ఎవరికి భయపడేది లేదని రాణీ రుద్రమదేవి, సమ్మక్క సారక్క ల స్ఫూర్తితో వరంగల్ ప్రజలకు సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ,బిజెపి టాప్ భభూపార్టీలు లోపాయికారిగా ఒప్పందం చేసుకొని బిఆర్ఎస్ పార్టీలో అసమర్థున్ని అభ్యర్థిగా ప్రకటించి బిజెపి అభ్యర్థిగా ఆరూరి రమేష్ గెలుపు కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకే 14 ఎంపీ స్థానాలు గెలిపించుకుని పార్లమెంట్ కి పంపాలని సూచించారు. మచ్చలేని నాయకుడు మా తండ్రిగారు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని ఆయనపై అభిమానంతో తనను గెలిపించాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సత్తా ఏంటో నిరూపించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తనను అత్యధిక మెజార్టీ గెలిపించిన తీరుగానే పాలకుర్తి ప్రజలు ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్యను అత్యధిక మెజార్టీని గెలిపించాలని కోరారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. తుక్కుగూడ వేదికగా ప్రచారం చేసిన విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి అర్హులైన వారికి ఇందిరమ్మ పథకం కింద ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరిగిందని ఎండిన పంటలకు రూ. 10 వేల నష్ట పరిహారం అందిస్తామని చెప్పి మాట తప్పిన కెసిఆర్ ఓడిపోయన తర్వాత యాత్రను చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతి కార్యకర్త సైనికులై కడియం కావ్య గెలుపు కోసం కృషి చేయాలని వేరే పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నాయకులతో విభేదాలు పెట్టుకోవద్దని క్రమ శిక్షణతో సమన్వయంగా కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా ఏంటో చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.